Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 318 | హైదరాబాద్ | ఆదివారం 04 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



ప్రముఖ దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు కన్నుమూత

భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వించదగ్గ దిగ్గజ దర్శకులలో ఒకరైన ప్రముఖ సీనియర్ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు కన్నుమూశారు. కొద్ది నిమిషాల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో వయోభారంతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రత్యామ్నాయ ప్రయోగాత్మక చిత్రాలతో, విభిన్న కథాంశాలతో భారతీయ సినిమా స్థాయిని పెంచిన ఆయన నిష్క్రమణ పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు

వృద్ధాప్యంలోనూ తగ్గని సినిమా తపన..

వయసు మీద పడినప్పటికీ సినిమాలపై సింగీతం శ్రీనివాసరావు గారికి ఉన్న మక్కువ ఏమాత్రం తగ్గలేదు. చివరిగా ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ నిర్మాణంలో 'సింగ్ గీతం' అనే ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించారు. ఏకంగా 94 ఏళ్ల వయసులోనూ ఆయన మెగాఫోన్ పట్టి సినిమాను తెరకెక్కించడం విశేషం. ఈ వయసులోనూ ఆయన చూపిన

-2వ పేజీలో



భారత వాయుసేనకు ఏటా 40 జెట్లు అత్యవసరం: ఐఏఎఫ్ చీఫ్

అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

సరిహద్దుల్లో కారాలూ మిరియాలూ నూరుతున్న శత్రు మూకల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే భారత వాయుసేన అమ్ములపొదిలో అస్త్రాలు తరిగిపోతున్నాయా? సార్వభౌమాధికార రక్షణలో తిరుగులేని కంచుకోటగా నిలిచే మన గగనతల రక్షకులకు 'స్క్వాడ్రన్ల కొరత' గుదిబండగా మారుతోందా? వైమానిక దళ వార్షిక మీడియా సమావేశంలో చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ చేసిన వ్యాఖ్యలు రక్షణ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.క్షీణిస్తున్న బలం.. పెరగాల్సిన విమానాలు: దేశ సైనిక పాటవంలో వాయుసేన పాత్ర అత్యంత కీలకమని, ప్రస్తుత కొరతను అధిగమించాలంటే ఏటా కనీసం 36 నుంచి 40 కొత్త యుద్ధ విమానాలను చేర్చుకోవాల్సిందేనని ఐఏఎఫ్ అధిపతి తేల్చిచెప్పారు. కాలం చెల్లిన మిగ్ విమానాల నిష్క్రమణతో తగ్గిపోతున్న స్క్వాడ్రన్ల సంఖ్యను తిరిగి గాడిన పెట్టేందుకు వేగవంతమైన ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు. జాప్యం జరిగితే ప్రత్యామ్నాయ మార్గాలు: స్వదేశీ పరిజ్ఞానంతో చేపట్టిన ఐదో తరం 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (AMCA) ప్రాజెక్టులో

-2వ పేజీలో

ఒకటి ఓసీ.. మరొకటి బీసీ

మండలి గ్రాడ్యుయేట్స్ ఎన్నికలపై బీఆర్ఎస్ సమీకరణాలు

- వరంగల్-ఖమ్మం-నల్లగొండ నుంచి ఏనుగు రాకేశ్ రెడ్డి ఖరారు!
- హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నుంచి బీసీకి చాన్స్
- బలమైన అభ్యర్థి కోసం అన్వేషణ.. ఆశావహుల పేర్లపై చర్చ

హైదరాబాద్, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)



శాసన మండలిలో పట్టభద్రుల కోటాలో ఖాళీ అవుతున్న రెండు స్థానాలకు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కూడా 'మండలి గ్రాడ్యుయేట్'ఎన్నికల సన్నద్ధతను వేగవంతం చేస్తోంది. హైదరాబాద్- రంగారెడ్డి-మహబూబ్‌నగర్‌తోపాటు వరంగల్-ఖమ్మం- నల్లగొండ మండలి గ్రాడ్యుయేట్ నియోజక వర్గాల్లో బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. కాంగ్రెస్, బీజేపీ నుంచి బరిలోకి దిగే వారిని కూడా దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులను ఎంపిక చేసే దిశగా కసరత్తు చేస్తోంది. ఒక స్థానాన్ని ఓసీ, రెండో సీటును బీసీ సామాజికవర్గానికి కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీంతో ఆయా సామాజికవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం అంతర్గతంగా పార్టీ నాయకత్వం అన్వేషిస్తోంది.

ఇప్పటికే రాకేశ్‌రెడ్డికి గ్రీన్ సిగ్నల్

వరంగల్- ఖమ్మం-నల్లగొండ మండలి గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి 2024 మేలో జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని మరోమారు బరిలోకి దించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. లక్షకు పైగా పట్టభద్రుల ఓట్లు సాధించి చివరి నిమిషం వరకు గట్టిపోటీ ఇచ్చినందునే రాకేశ్‌రెడ్డికి మరోమారు అవకాశం ఇవ్వాలని పార్టీ భావిస్తోంది. ఇటీవల ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా ముఖ్య నేతలతో జరిగిన భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు రాకేశ్‌రెడ్డి అభ్యర్థిత్వంపై సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. అయితే హైదరాబాద్-- రంగారెడ్డి-- మహబూబ్‌నగర్ స్థానం నుంచి

-2వ పేజీలో



కరెంట్ కోతలకు

ఎల్‌నినో కాదు.. కాంగ్రెసే కారణం

- లంచం ఇస్తే తప్ప ట్రాన్స్‌ఫార్మర్ రావట్లేదు: హరీశ్‌రావు

రాష్ట్రంలో కరెంటు కోతలకు ఎల్‌నినో కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది.. కానీ ఇది ఆ పార్టీ తెచ్చిన కరవని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. శనివారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కాగజ్‌మద్దూర్‌లో ఆయన పర్యటించారు. ముందుగా మహిళా రైతు నాగమణి పొలాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితో కలిసి పరిశీలించారు. రూ.60 వేలు పెట్టుబడి పెట్టి మూడెకరాలలో వరి వేశానని, బోర్లలో నీళ్లున్నా కరెంటు సరిపడా రాక ఎండిపోయిందని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల్లోనే మూడుసార్లు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా, మరమ్మతులకు నాలుగు రోజులు పట్టిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొలం దగ్గర పని చేసుకోవాల్సిన రైతులు సబ్‌స్టేషన్ల ముంగిట ధర్నా చేసే దౌర్భాగ్య పరిస్థితిని కాంగ్రెస్ కల్పించిందని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రూ.4,500 కడితే సాగుకు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిపాజిట్ ఛార్జీలు రూ.10 వేలకు

-2వ పేజీలో



'డిజిటల్'లో బాల భద్రత

- అందుకోసం సమష్టిగా కృషి చేద్దాం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ పిలుపు
- మహిళలు, పిల్లల రక్షణకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం: సీఎం రేవంత్
- బాధితుడి జీవితాన్ని నిలబెట్టడమూ న్యాయంలో భాగమేనని వెల్లడి
- చిన్నారులపై సైబర్ నేరాలపై 'నల్సా' సదస్సు ప్రారంభం
- పాల్గొన్న సుప్రీంకోర్టు, పలు హైకోర్టుల న్యాయమూర్తులు

హైదరాబాద్, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

డిజిటల్ యుగంలో చిన్నారుల భద్రతకు కుటుంబాలు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, న్యాయ సేవా సంస్థలు, టెక్నాలజీ సంస్థలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ విక్రమ్‌నాథ్ పిలుపునిచ్చారు. చిన్నారులపై సైబర్

-2వ పేజీలో

పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి పెట్టండి



- పర్యాటక రంగాన్ని కీలక ఆదాయ వనరుగా తీర్చిదిద్దాలి
- వనరుల సమీకరణపై జరిగిన సమావేశంలో అధికారులకు భట్టి ఆదేశం
- సమావేశానికి హాజరైన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

పర్యాటక రంగంలో పెట్టుబడులు. హిల్ట్-పిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, ప్రభుత్వానికి ఆదాయం పెంచేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన వనరుల సమీకరణపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. పౌరసరఫరా, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వ భూములను సమర్థవంతంగా వినియోగించుకోవడం, వాటి విలువను పెంచడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం, పర్యాటక రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదనపు ఆదాయ వనరులను గుర్తించడంతోపాటు పెట్టుబడులను ఆకర్షించే

- మిగతా 2వ పేజీలో



బీసీ బలమే.. బీఆర్ఎస్ బాట

పెద్దపల్లి, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

బీసీల హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యమే లక్ష్యంగా బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి బీసీ సెల్ సమావేశం నిర్వహించింది. పెద్దపల్లి ఆర్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశానికి ఎమ్మెల్సీ ఎల్.రమణ, పల్లె రవికుమార్‌గౌడ్, బాలరాజ్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీసీలతో పాటు వివిధ సామాజిక వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు

- మిగతా 2వ పేజీలో

తెలంగాణలో ఆటో చార్జీలు పెంపు



హైదరాబాద్, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

నగరంలో ఆటో చార్జీల మోత మోగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఆటోరిక్షా చార్జీలను పెంచుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం జీఓ విడుదల చేశారు. గతంలో మొదటి 1.6 కి.మీ దూరానికి రూ.20, ఆ తర్వాత ప్రతి కి.మీ.కు రూ.11 చొప్పున చార్జీలు ఉండగా, కొత్తగా పెంచిన చార్జీల ప్రకారం మొదటి 1.6 కి.మీ దూరానికి రూ.30, ఆ తర్వాత ప్రతి కి.మీ.కు రూ.14 చార్జీ ఉంటుంది. ఆటో నిరీక్షణ చార్జీలు ప్రతి నిమిషానికి 75 పైసల చొప్పున వసూలు చేస్తారు. రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీలపై ఒకటిన్నర రెట్లు అధికంగా ఉంటుంది. లగేజీపైనా భారం పెంచారు. ఒక్కో ప్యాకేజీపై 50 పైసల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. గరిష్టంగా 100 కిలోల వరకు అనుమతిస్తారు. కొత్త చార్జీలకు అనుగుణంగా ఆటోడ్రైవర్లను డిజిటల్

- మిగతా 2వ పేజీలో

‘డిజిటల్’లో బాల భద్రత

(మొదటి పేజీ తరువాయి)

వేధింపులు, ఆన్‌లైన్ బెట్టింగ్, లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్ వంటి ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో వారికి సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ‘పిల్లలు తమపై జరిగిన వేధింపులను వెల్లడించినప్పుడు మొదటి స్పందన అత్యంత కీలకం. ఓపికగా వినాలి.. గౌరవంగా చూడాలి. ఇకపై ఏం జరుగుతుందో వారికి అర్థమయ్యే భాషలో వివరించాలి’అని చెప్పారు. సైబర్ ప్రపంచంలో పిల్లలపై జరుగుతున్న లైంగిక దోపిడీని అరికట్టడం, బాలల హక్కులకు రక్షణ కల్పించడం, వారికి స్నేహపూర్వక న్యాయవ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నల్సా నిర్వహిస్తున్న దక్షిణ ప్రాంతీయ సదస్సు శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (టీఎస్‌ఎల్‌ఎస్‌ఏ) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఈ సదస్సు జరగనుంది. ప్రారంభ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహా, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ అలోక్ అరాధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ శామ్ కోషి, కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, సీఎం ఎ.రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులు, తెలంగాణ ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి, ఏఎస్‌జీ నరసింహ శర్మ, ఏఏజీలు ఇమ్రాన్‌ఖాన్, తేరా రజనీకాంత్‌రెడ్డి, పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి సీహెచ్ పంచాక్షరీ, రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు. చార్మినార్, గోల్కొండ వంటి చారిత్రక కట్టడాలతోపాటు హైటెక్ సిటీ వంటి సాంకేతిక కేంద్రానికి హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తోంది. బాలల భవిష్యత్తును సాంకేతికత ఎలా సురక్షితంగా తీర్చిదిద్దగలదో చర్చించేందుకు నగరం సరైన వేదిక. హైదరాబాద్‌లోనే జన్మించిన ప్రముఖ కవయిత్రి సరోజినీ నాయుడు రచించిన ‘టు మై చిల్డ్రన్’కవితలోని భావాల ప్రకారం.. ప్రతి తల్లీదండ్రి కోరుకునేది పిల్లలు నవ్వుతూ, బాధలకు దూరంగా ఎదగడమే. పిల్లలకు నేర్పుకునే, ఆడుకునే ప్రపంచాన్ని భయం లేకుండా అన్వేషించే స్వేచ్ఛ ఉండాలి. ఆ స్వేచ్ఛకు భద్రత కల్పించడం సమాజం బాధ్యత. సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్, ఆన్‌లైన్ గేమ్స్ పిల్లల జీవితంలో భాగమయ్యాయి. వాటి ద్వారా విద్య, స్నేహం వంటి ప్రయోజనాలతోపాటు అనేక ప్రమాదాలు కూడా ఎదురవుతున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ మోసాలు, లైంగిక వేధింపులు చిన్నారులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. నకిలీ ప్రొఫైళ్ల ద్వారా పిల్లలతో పరిచయం పెంచుకుని లైంగికంగా వేధించడం, వ్యక్తిగత ఫొటోలు పంపేలా ఒత్తిడి చేయడం, అనంతరం వాటితో బ్లాక్‌మెయిల్ చేయడం వంటి ఘటనలు ఆందోళనకరం. కృత్రిమ మేధ (ఏఐ) విస్తృత వినియోగం కూడా బాలల భద్రతకు కొత్త సవాళ్లు విసురుతోంది. చిన్నారుల సాధారణ ఫొటోలను మార్ఫింగ్ చేసి లైంగికంగా అసభ్యకరమైన నకిలీ చిత్రాలుగా రూపొందించడం, వాటిని సోషల్ మీడియా, మెసేజింగ్ గ్రూపుల్లో ప్రచారం చేయడం లేదా బ్లాక్‌మెయిల్‌కు ఉపయోగిస్తున్నారు. ఇలాంటి ఘటనలతో పిల్లల చదువు, ఆత్మవిశ్వాసం దెబ్బతినడంతోపాటు వారు ఇతరులకు దూరమయ్యే ప్రమాదం ఉంది. పిల్లలు బెదిరింపు సందేశాలు వచ్చినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పేలా ప్రోత్సహించాలి. లైంగిక బ్లాక్‌మెయిల్‌కు గురైన చిన్నారి.. ధైర్యంగా తమ సమస్యను చెప్పుకునే వ్యవస్థ అవసరం.

జీవితాన్ని నిలబెట్టడమే న్యాయం: సీఎం రేవంత్‌రెడ్డి..

మహాత్మాగాంధీ ఒక న్యాయవాది. ఆయన న్యాయాన్ని కేవలం వృత్తిగా చూడలేదు. పేదలు, బలహీనుల కోసం న్యాయాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించారు. అదే స్ఫూర్తితో న్యాయ సేవా సంస్థలు కూడా పనిచేస్తున్నాయి. ప్రతి ఒక్కరికీ న్యాయం అందాలి. డబ్బు లేక ఎవరికీ న్యాయం దూరం కాకూడదు. ఈ రోజుల్లో పిల్లలు ఎక్కువసేపు ఆన్‌లైన్‌లో గడుపుతున్నారు. వారు ఇంటర్నెట్‌లో ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులకు తెలియడం లేదు. ఇంటర్నెట్, ఏఐ, మన జీవితాలను ఎంతో సులభం చేశాయి. కానీ.. ఏది నిజం? ఏది అబద్ధం? ఏది మంచి? ఏది చెడు? అన్నది పిల్లలు వెంటనే గుర్తించలేరు. తెలియక చేసే చిన్న పొరపాటు పెద్ద సమస్యకు దారితీయొచ్చు. దాని ప్రభావం పిల్లలపైనే కాదు... వారి కుటుంబాలపై, సమాజంపైనా పడుతోంది. తెలంగాణలో మహిళలు, పిల్లల రక్షణకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతనిస్తోంది. పోలీసులు, భరోసా కేంద్రాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక కోర్టులు, న్యాయ సేవా సంస్థలు.. సమన్వయంతో పనిచేయాలి. న్యాయం.. అంటే నేరస్తుడికి శిక్ష పడటమే కాదు. బాధితుడి జీవితాన్ని తిరిగి నిలబెట్టడం. సైబర్ నేరాల కోసం--1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం-1098 నంబర్లు అంతా తప్పక గుర్తుంచుకోవాలి.

భవిష్యత్ భద్రతతో ముడిపడిన అంశం

కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్

నేడు మనం బాలలకు ఎలాంటి సురక్షిత వాతావరణం, విద్య, విశ్వాసం, న్యాయం కల్పిస్తామో.. అది రేపు దేశ భవితవ్యాన్ని నిర్దేశిస్తుంది. సాంకేతిక యుగంలో చదువుతోపాటే డిజిటల్ వ్యవస్థ కూడా చిన్నారులకు చేరువవుతోంది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌తోపాటు ఇతర ప్లాట్‌ఫామ్‌లు చాలామంది చిన్నారుల భవిష్యత్‌ను దెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు న్యాయ వ్యవస్థ, లీగల్ ఎయిడ్ మరింత చేరువ కావాలి. న్యాయ వ్యవస్థను సంప్రదించడం సులభతరంగా చేయాలి. పిల్లలే అత్యంత విలువైన ‘ఆస్తి’: జస్టిస్ పీఎస్ నరసింహా ఆధునిక జీవన విధానం, పని ఒత్తిళ్లు, సైబర్ ప్రపంచం కారణంగా తల్లిదండ్రులు పిల్లలకు తగినంత సమయం కేటాయించలేకపోతున్నారు. మానవ సమాజానికి అత్యంత విలువైన ఆస్తి పిల్లలే. అయితే, ఈ విషయాన్ని మన నాగరికత, సంస్కృతి తగినంత ప్రాధాన్యంతో గుర్తించలేదు. దేశ భవిష్యత్తును భద్రపరచాలంటే ముందుగా పిల్లల భవిష్యత్తును భద్రపరచాలి. తల్లిదండ్రులు పిల్లలతో గడపాల్సిన సమయాన్ని కూడా సైబర్ ప్రపంచమే ఆక్రమిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించేలా రాష్ట్రం ముందడుగు వేసి చట్టాన్ని తీసుకురావాలి. దేశంలో రోజురోజుకు పడిపోతున్న సంతానోత్పత్తి నేపథ్యంలో చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. బాలలకు ఉచిత న్యాయసేవలు: జస్టిస్ అలోక్ అరాధే డిజిటల్ వాతావరణంలో పిల్లలను రక్షించడం కేవలం విధానపరమైన అంశం కాదు. అది రాజ్యాంగపరమైన బాధ్యత. సంప్రదాయ నేరాలకు భిన్నంగా ఆన్‌లైన్ లైంగిక నేరాల్లో అజ్ఞాత ఖాతాలు, ఎన్‌క్రిపట?టడ్ సందేశాలు, వివిధ డిజిటల్ వేదికలు, వేర్వేరు దేశాలు లేదా న్యాయ పరిధులు దాటి పనిచేసే నిందితులు ఉండే అవకాశం ఉంది. డిజిటల్ ఆధారాలను తొలగించడం లేదా మార్చడం సాధ్యమవుతున్నందున వాటిని సరైన విధానంలో భద్రపరచడం, పరిశీలించడం, విశ్లేషించడం అత్యంత కీలకం. బాలలకు ఉచిత న్యాయ సేవలు అందించడం చట్టబద్ధ హక్కు. సాంకేతికత పిల్లల అభ్యాసం, సృజనాత్మకత, భావ వ్యక్తీకరణకు ఉపయోగపడే సాధనంగా ఉండాలి తప్ప వారి దోపిడీకి సాధనంగా మారకూడదు. పిల్లల భద్రత, సాంకేతికతలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సిన అవసరం లేదు. సాంకేతికత బాల్యానికి ఉపయోగపడేలా చూడటమే ముందున్న ప్రధాన సవాల్. పిల్లలను రక్షణ అవసరమైన వ్యక్తులుగానే కాకుండా ‘హక్కుదారులు’గా చూడాలి.

గోప్యతను కాపాడాలి: చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్

సాంకేతికతతో బాలలపై నేరాలు జరిగే విధానం మారుతున్నా, వారిని రక్షించాల్సిన రాజ్యాంగ బాధ్యత మాత్రం మారదు. డిజిటల్ ప్రపంచంలో బాలల రక్షణ, న్యాయానికి అందుబాటు కోసం న్యాయవ్యవస్థ, ప్రభుత్వం, పోలీసు, న్యాయ సేవా సంస్థలు, బాలల రక్షణ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి. తరగతి గదికి పిల్లలను అనుసంధానించే సాంకేతికతే.. గుర్తు తెలియని వ్యక్తులతోనూ వారిని అనుసంధానించే అవకాశం కల్పిస్తోంది. సృజనాత్మకతకు ఉపయోగపడే వేదికలను దుర్వినియోగపర్చి పిల్లలను మోసం, ప్రలోభపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, కౌన్సెలర్లు పిల్లల మాటలను నిందించకుండా, సానుభూతితో వినాలి. లైంగిక నేరాల బాధిత బాలల గౌరవం, గోప్యత, వ్యక్తిగత గుర్తింపును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాలల రక్షణకు ‘ఫ్రీడమ్ ఫ్రమ్ బాండెడ్ లేబర్’పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. బానిస కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి, న్యాయ సాయం, బాధితుల రక్షణ, పునరావాసం, తిరిగి సమాజంలో కలిసేలా చేయడమే దీని లక్ష్యం. బాలల భద్రత, గౌరవం, రక్షణకు అన్ని వర్గాలూ సమష్టిగా కట్టుబడి పనిచేయాలన్న సంకల్పానికి ప్రతీకగా ఏర్పాటు చేసిన ‘కమిట్‌మెంట్ వాల్’ను కూడా ఆయన ఆవిష్కరించారు. ‘న్యాయ రథం’పేరుతో మొబైల్ లోక్ అదాలత్ వాహనాన్ని జస్టిస్ విక్రమ్‌నాథ్ జెండా ఊపి ప్రారంభించారు. న్యాయ సేవలను ప్రజల చెంతకే తీసుకెళ్లడం, న్యాయ వ్యవస్థను ఆశ్రయించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అందుబాటులో, తక్కువ ఖర్చుతో, వేగవంతమైన న్యాయం అందించడం ఈ మొబైల్ లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశం.

ఒకటి ఓసీ.. మరొకటి బీసీ

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది తేలిన తర్వాతే అధికారికంగా ఇద్దరి అభ్యర్థుల పేర్లను ప్రకటించాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఇదిలా ఉంటే హైదరాబాద్-- రంగారెడ్డి-- మహబూబ్‌నగర్ స్థానం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన బలమైన అభ్యర్థిని దించాలని పార్టీ నిర్ణయించింది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన కాసాని జ్ఞానేశ్వర్ కుమారుడు వీరేశ్, ఉద్యమ సమయం నుంచి పార్టీలో కొనసాగుతున్న నాగేందర్ గౌడ్‌తోపాటు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కూడా టికెట్ ఆశిస్తున్న వారి జాబితాలో ఉన్నారు. అయితే మహబూబ్‌నగర్ జిల్లాలో బీసీ సామాజికవర్గానికి చెందిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను బరిలోకి దించితే ఎలా ఉంటుందనే చర్చ కూడా సాగుతోంది. హైదరాబాద్- రంగారెడ్డి మహబూబ్‌నగర్, వరంగల్- ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో అసెంబ్లీలోని మూడింట రెండు వంతు స్థానాల్లో ఎన్నికల సందడి నెలకొంది. 119 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను 78 సెగ్మెంట్ల పరిధిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్నికలు జరిగే ఆరు ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో ఇటీవల కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రతీ వంద మంది ఓటర్లకు ఒకరు చొప్పున ఇన్‌చార్జీలను నియమించి ఓటరు నమోదుపై దృష్టి సారించాలని ఆదేశించారు. దసరా తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ కూడా పార్టీ ముఖ్య నేతలతో సమావేశమవుతారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

ఖైరతాబాద్ పరిణామాలపై నజర్

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించిన నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలను బీఆర్ఎస్ నిశితంగా గమనిస్తోంది. న్యాయపరమైన అంశాలు అడ్డుగా ఉన్నందున ఖైరతాబాద్‌కు ఇప్పట్లో ఉప ఎన్నిక నిర్వహించలేమని ఎన్నికల సంఘం చెప్పింది. అయితే, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు పార్టీ కేడర్‌ను సమన్వయం చేసే బాధ్యతను ప్రస్తుతానికి అప్పగించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన కుమారుడు సాయికిరణ్‌ను ఈ స్థానంలో పోటీ చేయించేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది.

కరెంట్ కోతలకు ఎల్‌నినో కాదు.. కాంగ్రెసే కారణం

(మొదటి పేజీ తరువాయి)

పెంచారని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్తది ఇవ్వడానికి రోలింగ్ స్టాక్ లేదని చెబుతున్నారన్నారు. లంచం ఇస్తే తప్ప ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేని పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. ఎల్‌నినోపై ఆరేడు నెలల ముందుగానే వాతావరణ శాఖ హెచ్చరించినా ముందస్తుగా బొగ్గు నిల్వ చేసుకోకుండా, ఒప్పందాలు చేసుకోకుండా నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.గత ప్రభుత్వం ముందుచూపుతో నిర్మించిన సింగరేణి థర్మల్ ప్లాంటు ద్వారా ఉత్పత్తి అవుతున్న 800 మెగావాట్లను రాజస్థాన్‌కు అమ్ముకోవడానికి జాయింట్ వెంచర్ చేసుకున్నారని ఆరోపించారు. తక్షణం దీన్ని రద్దు చేసి, ఆ కరెంటును మనకే వినియోగించాలని లేఖ రాసినట్లు గుర్తుచేశారు. భారాస నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఆనాటి రోజులు తెస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజంగానే ఆనాటి కరెంటు కోతలు తెచ్చారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. 24 గంటలు కాదు కదా..కనీసం 6 గంటలు కూడా కరెంటు ఇవ్వలేక చేతులెత్తేశారని ‘ఎక్స్’లో విమర్శించారు. ‘పంటలు ఎండి.. కడుపు మండిన రైతులు మెదక్ జిల్లా రామాయంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నాకు దిగాల్సిన పరిస్థితి వచ్చింది. రేవంత్‌రెడ్డి.. పరిపాలన అంటే మైకుల ముందు మాటలు దంచడం కాదు.. అన్నదాతకు అండగా నిలవడం, సాగునీరు, నాణ్యమైన కరెంటు అందించి రైతు బతుకును నిలబెట్టడం’ అని హరీశ్ పేర్కొన్నారు.

బీసీ బలమే.. బీఆర్ఎస్ బాట

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. బీసీలకు సామాజికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవ చూపిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని రమణ విమర్శించారు. బీసీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి బీఆర్ఎస్ హయాం లో చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణు లకు సూచించారు. బీసీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్, సింగిల ్విండో చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కొయ్యడ సతీష్, బీసీ సెల్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులను వేగంగా కార్యరూపంలోకి తీసుకురా వాలని సూచించారు. హిల్ట్--పిలో ఎలాంటి అభ్యంతరాలు లేని పార్కులకు సంబంధిం చిన దరఖాస్తులకు త్వరితగతిన క్లియరెన్స్ ఇవ్వాలని ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలకు మరింత అవగాహన కల్పించేందుకు ఆరు పార్కుల్లో మంత్రుల ఆధ్వర్యంలో రోడ్‌షోలు నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించేలా ప్రాజెక్టులను సిద్ధం చేయాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాబోయే గ్లోబల్ సమ్మిట్‌లో దేశ, విదేశీ పెట్టుబడిదారులకు తెలంగాణ పర్యాటక రంగంలోని అవకాశాలను సమగ్రంగా ప్రదర్శించేందుకు 70--80 డీపీఆర్‌లు సిద్ధం చేయాలని సీఎస్‌కి సూచించారు. రాష్ట్రంలోని చారిత్రక కోటలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) 11 కోటలకు బిడ్లు ఆహ్వానించినట్లు అధికారులు తెలిపారు. టైగర్ టూరిజం కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని భట్టి ఆదేశించారు. నిజాంసాగర్‌లోని నిజాం గెస్ట్‌హౌస్‌ను పర్యాటక అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్ ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా తదితర అధికారులు పాల్గొన్నారు.



కామన్ పాస్‌తో ఈజీ జర్నీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

మెట్రో, ఆర్టీసీ బస్సులో సహచర మంత్రులతో కలిసి ప్రయాణం

హైదరాబాద్, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

సమగ్ర ప్రజారవాణా వ్యవస్థ ద్వారా నగరంలో ప్రయాణం సులభతరమవుతుందని, ప్రజారవాణా సంస్థలను ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడం వల్ల ప్రయాణికులు తమకు అనువైన వ్యవస్థను ఎంపిక చేసుకొనేందుకు అవకాశం ఉంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ సదుపాయాన్ని, ప్రయాణికుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకొనేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజహరుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్‌లు అధికారులతో కలిసి శనివారం మెట్రోరైల్, సిటీబస్సులో ప్రయాణం చేశారు. మొదట బేగంపేట్ మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు మెట్రోలో పయనించారు.?ఈ సందర్భంగా కామన్‌పాస్ వినియోగంపైన ఆయన ప్రయాణికులతో మాట్లాడారు. మెట్రో ప్రయాణం అనంతరం గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆర్టీసీబస్సు సేవలు అందుబాటులో ఉండడంవల్ల సమయం ఆదా అవుతుందని, కానీ అన్ని చోట్ల లాస్ట్‌మైల్ కనెక్టివిటీ లేకపోవడంవల్ల ఇబ్బందిగా ఉంటోందని పలువురు ప్రయాణికులు డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. రెండు సార్లు టిక్కెట్ తీసుకోవలసిన ఇబ్బంది తప్పిందని, కామన్‌పాస్ చార్జీలు మాత్రం చాలా ఎక్కువగా ఉన్నట్లు పలువురు ప్రయాణికులు తెలిపారు.అనంతరం జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి సిటీబస్సులో సెక్రెటేరియట్ వరకు పయనించారు. బస్సులోనూ ప్రయాణికులతో ముచ్చటించారు. ఒకే పాస్‌తో మెట్రో, సిటీ బస్సులను వినియోగించుకోవడం వల్ల ఎలాంటి గందరగోళానికి తావు ఉండదని ఈ సందర్భంగా భట్టి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మెట్రో--ఆర్టీసీ సేవలను అనుసంధానం చేశామని, భవిష్యత్తులో ఆటోలు, ఊబర్ వంటి ఇతర రవాణా సేవలను కూడా అనుసంధానం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ప్రజారవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రజలను వ్యక్తిగత వాహనాల నుంచి ప్రజా రవాణా వైపు ఆకర్షించాలంటే ఆర్టీసీ, మెట్రో సేవలను సమన్వయంతో, సౌకర్యవంతంగా అందించాల్సిన అవసరముందన్నారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకుని కామన్ పాస్ సేవలను మరింత మెరుగుపరుస్తామని పొన్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్--మెట్రో) ఎన్‌వీఎస్ రెడ్డి, మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు మేనేజింగ్ డైరెక్టర్ అజిత్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీలు చేసేందుకే ఆయుధాలు చోరీ

వివరాలు వెల్లడిస్తున్న మల్కాజ్‌గిరి కమిషనర్ సుమతి

బ్యాంకులు, జ్యువెల్లరీ షాపులలో దొంగతనాలకు వినియోగించేలా ప్రణాళిక

హైదరాబాద్, అక్టోబరు 03 (ప్రజాతీర్పు)

బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీలో ఎలాంటి ఉగ్రకోణాలు లేవని, ఆయుధాలతో బెదిరించి చోరీలు చేయాలనే ఉద్దేశంతోనే దొంగతనం చేశారని మల్కాజ్‌గిరి కమిషనర్ సుమతి వెల్లడించారు. ఇక్కడి నుంచి ఎత్తుకెళ్లిన ఆయుధాలను బ్యాంకులు, జ్యువెల్లరీ షాపులలో చోరీలకు వాడాలనుకున్నారని, ధనవంతులను బెదిరించి దోపిడీ చేయాలని నిందితులు కుట్ర చేసినట్లు సీపీ తెలిపారు. ప్రధాన నిందితుడు మాజీ హవల్దార్ ఉప్పుతోళ్ల మల్లేష్ కస్టడీ విచారణలో తెలిపిన వివరాల ఆధారంగా మల్లేష్ అన్న మల్లిఖార్జున్, స్నేహితుడు నిరంజన్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన అక్రమ ఆయుధాల వ్యాపారులు ఆవి డే అలియాస్ ఓబీ, బీర్బల్ షా, ప్రకాశం జిల్లా మర్కాపురానికి చెందిన సిపాయి కొండూరి శేషులు, నాయక్ వినోద్ కుమార్, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన హవల్దార్ ప్రవీణ్‌లను అరెస్ట్ చేసి, జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వివరాలను కమిషనర్ శనివారం మీడియాకు వెల్లడించారు.

ప్రముఖ దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

అంకితభావం, పనితీరు చిత్ర పరిశ్రమను ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా, ఈ సినిమాతో ఆయన విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుని తన సత్తా ఏంటో మరోసారి నిరూపించుకున్నారు. అపూర్వ చిత్రాలతో తెలుగు, తమిళ భాషలతో పాటు భారతీయ చలనచిత్ర చరిత్రలో చెరగని ముద్ర వేసిన సింగీతం శ్రీనివాసరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని సినీ ప్రముఖులు, అభిమానులు ప్రార్థిస్తున్నారు.

భారత వాయుసేనకు ఏటా 40 జెట్లు అత్యవసరం: ఐఏఎఫ్ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

జాప్యం జరిగితే, తాము ఇతర విదేశీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించక తప్పదని హెచ్చరించారు. రష్యా తమ సుఖోయ్-57 (ఫ్రా-57) విమానాన్ని ప్రతిపాదించినప్పటికీ, దీనిపై ప్రభుత్వం ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. ఎంఆర్ఎఫ్ఏ, సరికొత్త సాంకేతికత: 114 మల్టీరోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు ధరల చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని, అనుకున్నట్లు జరిగితే ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఈ మెగా ఒప్పందం ఖరారవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ఆధారిత వాయుసేనగా ఎదగడమే కాక, ‘సమగ్ర దేశ విధానం’ ద్వారా స్వయం సమృద్ధిని సాధిస్తామని ఉద్ఘాటించారు.

తెలంగాణలో ఆటో చార్జీలు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

మీటర్‌లను ఏర్పాటు చేసుకోవాలని రవాణా కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఇందుకోసం 3 నెలల గడువు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా.. నగరంలో రవాణా శాఖ లెక్కల ప్రకారం సుమారు 1.4 లక్షల ఆటోలున్నాయి. పెంచిన చార్జీల ప్రకారం సుమారు 8 లక్షల మంది ప్రయాణికులు రోజుకు కనిష్టంగా 3 కి.మీ ప్రయాణిస్తారని భావిస్తే.. రోజుకు రూ.1.14 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా.



వేతన బకాయిలు చెల్లించాలని కార్మికుల ఆందోళన

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 03

కోయగూడెం ఓ బి పనులను నిర్వహించిన ఎల్ ఎస్ ఎన్ కంపనీ యాజమాన్యం కార్మికులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని శనివారం కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎల్ఎస్ఎన్ క్యాంపు లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యులను తమ హక్కులు వేతనాలు బోనస్ ఈపీఎఫ్ లపై నిలదీశారు మాకు చెల్లిస్తామన్న వేతనాల బకాయిలు వాయిదాల మీద వాయిదాలు పెట్టి వాయిదా లు గడిచిపోతున్నప్పటికిని మాకు ఇవ్వకపోవడం ఏమిటని మండిపడ్డారు. ఇట్టి విషయంలో తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు తెలంగాణలో అతిపెద్ద పండుగ దసరా సమీపిస్తున్న మాకు రావాల్సిన బకాయిలను చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు చెల్లించేంతవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని అన్నారు.విషయము తెలుసుకున్న బోడు ఎస్ఐ తిరుపతి ఎల్ ఎస్ ఎన్ క్యాంపుకు చేరుకొని కార్మికులతో కార్మిక సంఘాల నాయకులు ఎల్ఎస్ఎన్ యాజమాన్యంతో చర్చించారు .ఇట్టి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎస్సై కి ఎల్ఎస్ఎన్ ప్రతినిధులు వివరించారు. మా సమస్య పరిష్కారం కానంత వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని కార్మికులు అక్కడే మకాం వేసి కూర్చున్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిలను ఇప్పించే విధంగా సింగరేణి యాజమాన్యం పోలీస్ అధికారులు చొరవ చూపాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్,ఐ ఎన్ టి యు సి నాయకులు బానోత్ నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు బానోత్ శంకర్,రఘురాం, శ్రీను, గోపాల్,గన్నా, వీరన్న,గోపి, ప్రసాద్, మోహన్,కటారి బాబు పాల్గొన్నారు.



ఇల్లందు ఏరియాలో లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 03

ఏరియాలో ఔఉఉ+ూూ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా రీజినల్ లెవెల్ లాన్ టెన్నిస్ మరియు బాస్కెట్‌బాల్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం వి. కృష్ణయ్య మాట్లాడుతూ, ఉద్యోగులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందిస్తాయని, ఉద్యోగులు తమ మిత్రులతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చని తెలిపారు. అనంతరం క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. విజేతలను అభినందించిన జీఎం, పోటీల్లో ఓడిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేసి భవిష్యత్ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, ఔఉఉ+ూూ కోఆర్డినేటర్ కిషోర్, జనరల్ కెప్టెన్ బాబురావు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీకాంత్

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 3 (ప్రజాతీర్పు)



ఎల్లారెడ్డిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగ శ్రీకాంత్ రెడ్డి శనివారం ఎన్నికల బరిలో నిలిచి ఎట్టకేలకు గెలుపొందారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడి పోటీ కోసం ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా 22 ఓట్లతో శ్రీకాంత్ రెడ్డి ఎన్నిక కావడం చర్చనీయాంశం. గత ఐదు ఏళ్ల నుంచి బిజెపి సీనియర్ నాయకుడిగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మొదట ఆరుగురు అభ్యర్థులు పోటీ పడగా, చివరకు ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచారు. ఓటింగ్ ద్వారా పట్టణ అధ్యక్షులు ఎన్నుకోవాలని కార్యకర్తలు కోరగా శ్రీకాంత్ రెడ్డి ఈ ఎన్నికల్లో విజయం సాధించాడు. ఎన్నికల్లో గెలిచిన శ్రీకాంత్ రెడ్డిని, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ సబేర బేగం, వైస్ చైర్మన్ గుండాటి వెంకటరెడ్డి, చిన్ని బాబు, మిండే శ్రీనివాస్, పార్టీ సీన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందించారు..

ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన: వేముల సాంబయ్య గౌడ్

- ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మద్దతు, ఎన్ఎంయు, టి ఎం యు. ఈయు.ల జేఏసీకే

నర్సంపేట అక్టోబర్ 3 ప్రజాతీర్పు ప్రతినిధి



నర్సంపేట పట్టణం లోని ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయూ, టీఎం యూ, ఈ యు, సంఘా ల జేఏసీ కి మద్దతు ఇవ్వాలని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి పిఎన్ రావు తో పాటు కార్మికు సంఘాల నాయకులతో కలిసి "కాగడ" "బస్"గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మిత్రపక్షాల నాయకులు యాదయ్య, బాబు, శ్రీలత, శంకరయ్య, ఎండి పాషా మహిళా ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ నర్సంపేట విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరికి ఏ సహాయం వచ్చిన కవితక్క ఉందని గుర్తించండి

- కష్టాల్లో ఉన్న ఒక మహిళ కు అండగా నిలిచిన...
- మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత,హారిత...
- ఆరు నెలల కు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ...
- భళా కవితక్క,హరితక్క అని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు హర్షం...
- ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చెయ్యాలని బి ఆర్ ఎస్ నాయకుల విజ్ఞప్తి...

కురవి అక్టోబర్ 03(ప్రజా తీర్పు విలేఖరి)



చిద్రమైన బతుకులతో వెంటాడుతున్న క్రమంలో ఒక దూత గా వచ్చి మోదుగుల గూడెం గ్రామానికి చెందిన కప్పల ఈశ్వరమ్మ కూతురు కప్పల విజయలక్ష్మి మతి స్థిమితం కొల్పోయి తన కోడుకునే గుర్తు పట్టలేనంతా స్తాయిలో ఉండి తన కోడుకునే అరే తమ్ముడు అని పిలిచే దయానీయ స్థితిలో ఉన్న ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన ఆరు నెలల వరకు సహాయం అందించినందుకు మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవితక్కకి, మరియు హరితక్కకు మోదుగుల గూడెం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఎవరికైనా ఏ కష్టం వచ్చినా "నేనున్నాను"అంటూ ధైర్యం చెప్పడమే కాకుండా,అవసరమైన సమయంలో చేతనైన సహాయం చేయడం నిజమైన మానవత్వానికి నిదర్శనం.ఒక మహిళ కష్టాన్ని అర్థం చేసుకుని,ఆమెకు తోడుగా నిలిచి కవితక్క,హరితక్క లు ఇద్దరూ కలిసి చేసిన ఈ సహాయం ఎంతో గొప్పది.ప్రజల మధ్య ఉంటూ,ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, మానవత్వంతో ముందుకు సాగుతున్న మీ ఇద్దరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు.మీరు చేసిన ఈ సహాయం ఆ మహిళకు కేవలం సహాయం మాత్రమే కాదు,కష్ట సమయంలో ఒక గొప్ప ధైర్యం అని మోదుగుల గూడెం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కవితక్కకి, హరితక్క కు మరోక సారి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మానాది రాజేష్, బండమీద సంపత్,పెదమాముల అంజీ, ప్రశాంత్,లింగా,తీగుల రఫీ, బి ఆర్ ఎస్ పార్టీ వార్డుఖ సభ్యులు కందిపాటి వెంకన్న,అయిలి వీరేందర్, కొత్త ప్రవీణ్,తీగుల యాకన్న,ఎస్ కె పాషా,కుంట జస్వంత్,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



కురవి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో...

డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం...

కురవి అక్టోబర్ 03(ప్రజా తీర్పు విలేఖరి)

కురవి సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం బాలికల హాస్టల్ నూతన భవనంలోకి మార్చుటకు కృషి చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి కృతజ్ఞతలు తెలుపుతూ,కురవి మండల కేంద్రంలోని పాత ఎస్సీ వసతి గృహాన్ని నూతనంగా నిర్మించిన భవనంలోకి తరలించేందుకు ప్రత్యేక చొరవ చూపి సహకరించిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్‌కు దళిత నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పాత ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని నూతన భవనంలోకి వసతి గృహాన్ని తరలించాలనే డిమాండ్‌తో దళిత నాయకులు చేసిన విజ్ఞప్తికి ఎమ్మెల్యే స్పందించారని వారు తెలిపారు.విద్యార్థుల సంక్షేమం,సౌకర్యం,భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నూతన భవనంలోకి తరలించేందుకు ఎమ్మెల్యే సహకరించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్‌కు కృతజ్ఞతగా శనివారం కురవి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు దళిత నాయకులు తెలిపారు.డాక్టర్.బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత,దళిత రత్న,కురవి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దైద భద్రయ్య,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ,సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత కిన్నెర మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు ఇరుగు వెంకన్న,అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు ఆధ్వర్యంలో పాత భవనంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించడం హర్షణీయమని దళిత సంఘాల నాయకులు అన్నారు.నూతన వసతి గృహ భవనంలో విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యాలు, సురక్షితమైన వాతావరణం అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్‌కు దళిత నాయకులు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లం ఉప్పలయ్య, హమాలీ సంఘం అధ్యక్షులు పిడమర్తి రమణయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దైద నితిన్,చింటూ, సందీప్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు ఏరియాలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ -6 ప్రారంభం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 03

కేంద్ర ప్రభుత్వం, కోల్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్-6 కార్యక్రమాన్ని ఇల్లందు ఏరియాలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం కార్యాలయాలు, పరిసరాలను శుభ్రంగా ఉంచడం మాత్రమే కాకుండా, కార్యాలయాల్లో పారదర్శకత, సమయపాలన, క్రమశిక్షణ, సమర్థవంతమైన పని విధానం కూడా స్వచ్ఛతలో భాగమేనని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన పని ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పెండింగ్ ఫైళ్లు మరియు ఉద్యోగుల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనవసరమైన రికార్డులు, వ్యర్థ పదార్థాలను తొలగించి కార్యాలయాలను మరింత క్రమబద్ధంగా తీర్చిదిద్దాలని, ఉద్యోగులు మరియు ప్రజలకు పారదర్శకంగా, సౌకర్యవంతమైన సేవలు అందించాలని కోరారు. స్వచ్ఛతను ఒక కార్యక్రమంగా కాకుండా రోజువారీ పని విధానంలో భాగంగా కొనసాగించాలని జీఎం పిలుపునిచ్చారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులందరూ స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్-6 ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, డీజీఎం (పర్సనల్) అజ్మీర్ తుకారాం, డీజీఎం (ఫైనాన్స్) నాగలక్ష్మి, డి.వై.ఎస్.సి. (సివిల్) వినయ్ సాగర్, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, ఎస్టేట్ అధికారి శివ వీర కుమార్, ఐ.టి. అధికారి చైతన్య, సీనియర్ పర్సనల్ ఉ కమ్యూనికేషన్ సెల్ అధికారి జి. సుధాకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

'పొగ' పీల్చి 3.25 లక్షల మంది మృతి

పొగతాగితే ఆరోగ్యానికి హానికరం అని మనకు తెలుసు. కానీ పరోక్షంగా పొగ పీల్చినా ప్రాణాలు పోతాయని.. అది కూడా నేరుగా పొగ తాగిన వారితో దాదాపు సమానమైన అనారోగ్యాన్ని కలిగిస్తుందని తాజాగా మరో సర్వే బయటపెట్టింది. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగని వారు కూడా పరోక్షంగా పొగ పీల్చి ప్రాణాలు కోల్పుతున్నారు. తాజాగా గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) అధ్యయనం ప్రకారం భారత్‌లో 2023లో 3.25 లక్షల మంది పరోక్షంగా పొగతాగి ప్రాణాలు కోల్పోయారు. ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లోనే ఈ పరోక్ష ధూమపానం ఉంటున్నదని అధ్యయనం వెల్లడించింది. నీతి అయోగ్ మాజీ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ మాట్లాడుతూ 1990తో పోలిస్తే 2023 నాటికి పరోక్ష ధూమపానానికి గురవుతున్న వారు 31 శాతానికి తగ్గినా.. జనాభా పెరుగుదల కారణంగా బాధితుల సంఖ్య మాత్రం పెరిగిందన్నారు. 2023లో సుమారు 44.4 కోట్ల మంది భారతీయులు పరోక్షంగా ధూమపానానికి గురైనట్లు జీడీబీ అధ్యయనంలో తేలిందన్నారు.

అడ్వకేట్ హుస్సేన్‌కు ఘన సన్మానం

కూకట్‌పల్లి,అక్టోబర్ 03(ప్రజాతీర్పు)



తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన?? మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా వక్ఫ్ పరిరక్షణ సమన్వయ కమిటీ సభ్యుడిగా అడ్వకేట్ హుస్సేన్ నియమితులైన సందర్భంగా, కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై, అడ్వకేట్ హుస్సేన్‌ను ఘనంగా సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాల సమన్వయంలో అడ్వకేట్ హుస్సేన్ తన బాధ్యతలను చట్టపరమైన పరిధిలో నిజాయితీ, నిబద్ధత మరియు పారదర్శకతతో నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఆయనకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి , బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు, మసీదు ముస్లిం కమిటీల ప్రతినిధులు, న్యాయవాదులు, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని అడ్వకేట్ హుస్సేన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ హుస్సేన్ మాట్లాడుతూ, తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, న్యాయవాదులు మరియు కమ్యూనిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చట్టపరమైన పరిధిలో నిజాయితీగా, అంకితభావంతో మరియు పారదర్శకంగా నిర్వహిస్తానని తెలిపారు. అడ్వకేట్ హుస్సేన్‌కు నూతన బాధ్యతల్లో విజయం చేకూరాలని కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు ప్రముఖులు ఆకాంక్షించారు.

విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 3



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రస్మా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి, వారు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. విద్యార్థులతో తల్లిదండ్రులతో పాటు ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయులేనని, కాబట్టి వారి ప్రవర్తన, ఆలోచనా విధానం, మనస్తత్వంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సమయంలో సరైన మార్గనిర్దేశం చేయాలని , పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో కూడా పంచుకునే అవకాశం ఉన్నందున, పాఠశాలల్లో వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార వినియోగానికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, వాటి అధిక వినియోగం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా, విజ్ఞతతో వినియోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు ఆపదకర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వాటిని ఎలా గుర్తించాలి, ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలల రక్షణ, సైబర్ భద్రత తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్బీఐ రాష్ట్ర నాయకులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, డి.టి.ఓ. శ్రీనివాస్, ఎస్బీఐ జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

'ఉమంగ్' పేరుతో నూతన విద్యార్థినులకు స్వాగతం..

ఉత్సాహంగా సాగిన కార్యక్రమం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 03

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), కరీంనగర్‌లో వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థినులను ఆహ్వానిస్తూ 'ఉమంగ్' పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. నూతన విద్యార్థినులు, సీనియర్ విద్యార్థినులు, అధ్యాపకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొనేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అఫ్సరి ఉస్మానీ హాజరై నూతన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు విద్యతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి దాస్యం సేనాదిపతి ముఖ్య అతిథిగా, డా. గుండా శంకర్ గౌరవ అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కళాశాల పరీక్షల నియంత్రణాధికారి డా. జి. శ్రీనివాస్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎం. కల్పన కార్యక్రమంలో పాల్గొని నూతన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. వాణిజ్యశాఖ ఇన్‌చార్జి డా. బి. రజని దేవి విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ, విద్యార్థి దశలో అకడమిక్ ఎక్సలెన్స్‌తో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యశాఖ అధ్యాపకులు జె. స్వప్న, ఎస్. సుధామ, ఆర్. సతీష్, కె. అనూష, ఎం. సృజన, సి.హెచ్. రమ్య, టి. కృష్ణవేణి పాల్గొని నూతన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థినుల్లో ఆనందోత్సాహాలను నింపాయి. నూతన విద్యార్థినులకు కళాశాల వాతావరణాన్ని పరిచయం చేయడంతో పాటు సీనియర్ విద్యార్థినులు, అధ్యాపకులతో స్నేహపూర్వక సంబంధాలను ఏర్పరచుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. నూతన విద్యార్థినుల భవిష్యత్ విద్యాభ్యాసం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

రెండో రోజూ ఆందోళన

అయితే ఏఐఎస్ఏ కార్యకర్తలు శనివారం కూడా జంతర్ మంతర్ వద్దకు చేరుకుని తమ ఆందోళన కొనసాగించారు. దీంతో పోలీసులు 150 మందికి పైగా కార్యకర్తలు, నేతలను అరెస్ట్ చేశారు. శుక్రవారం అరెస్టయిన ఏఐఎస్ఏ జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా మధ్యాహ్నం ఒంటిగంటకు జంతర్ మంతర్ చేరుకుని తమ నిరసనను కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ద్రోహిగా పేర్కొంటూ ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొందరు ఆందోళనకారులు తమను తాము చైన్లతో బంధించుకుని నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేయడం ప్రారంభించారు.



వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ రోడ్డు పనులపై పరిశీలన

నర్సంపేట అక్టోబర్ 3 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం విజ్ఞప్తి మేరకు.. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ముందు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నందున ఉ ప్రజల రాకపోకలకై ఇబ్బందిగా ఉండడంతో ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోదరుడు అజయ్ వచ్చి దెబ్బతిన్న రోడ్డును పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి రోడ్డు నిర్మాణానికై సుమారు 35 లక్షల రూపాయలతో టెండర్ వేయడం జరిగిందని..దీపావళి లోపు పనులు పూర్తి చేస్తామని,సీసీ రోడ్డు వేసి మరియు ఇరువైపులా డ్రైనేజ్ కట్టించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది..

కరెంటు షాకులు పెడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం

– ఎల్లారెడ్డిపేట సీఐ ఓదెల వెంకటేష్

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు) అక్టోబర్ 3



వేటగాళ్ళు రైతులు అడవి జంతువుల కోసం కరెంటు షాకులు ఉచ్చులు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడి కేసుల పాలు కావద్దని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ వెంకటేష్ పేర్కొన్నారు, గంభీరావు పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్ మాట్లాడుతూ అడవి జంతువుల భారీ నుండి పంట పొలాలను రక్షించుకోవడం కోసం రైతులు వేటగాళ్లు కరెంటు షాకులు పెడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం ఆయన హెచ్చరించారు, అడవి జంతువుల భారీ నుండి పంట పొలాన్ని రక్షించుకోవడం కోసం గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఇద్దరు దంపతులు గంట దేవయ్య గంట లక్ష్మీలు కరెంట్ షాక్ కు గురై మరణించారని ఆయన గుర్తు చేస్తూ ఇటువంటి సంఘటనలు కొనరావు పేట రుద్రంగి మండలాలలో జరిగాయని గుర్తు చేశారు, పంట పొలాల చుట్టూ అడవులల్లో కరెంట్ షాక్ లు పెట్టి ప్రమాదాలకు కారణమైతే అవి మర్డర్ కేసుతో సమానంగా కేసుల పాలు అవుతారని హెచ్చరించారు, విలేకరుల సమావేశంలో ఎస్సై పాల్గొన్నారు,

హిందూ దేవాలయాలపై దాడులు దుర్మార్గం

- నిందితులను వెంటనే శిక్షించాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యం

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు,

ఎండపల్లి) అక్టోబర్ 03 :

హైదరాబాద్ దిల్ షుక్ నగర్ లోని సంతోషిమాత ఆలయంలో మహమ్మద్ అన్సారి అనే వ్యక్తి అల్లాహు అక్బర్ అంటూ పూజారి గుడి లోపల పూజ చేస్తున్న సమయంలో అమ్మవారి విగ్రహాన్ని కర్రతో కొట్టి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని, ఇది యావత్ హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనని, యావత్తు హిందువులంతా ఈ పరిణామాన్ని తీవ్రంగా ఖండించాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యం అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి మాట్లాడుతూ తెలంగాణలో హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, అన్యమతస్తులు హిందూ దేవాలయాలపై దాడి చేసి దేవీ,దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.దాడులకు పాల్పడిన మతోన్మాదులను మతిస్థిమితం లేని పిచ్చివాళ్లుగా ముద్ర వేయడము తెలంగాణలో ప్రభుత్వ యంత్రాంగానికి పరిపాటిగా మారిందని, .ప్రభుత్వ యంత్రాంగమే నిందితులను శిక్ష నుండి తప్పించేందుకు ఒక పథకం ప్రకారం కేసు నీరుగారి పోయే విధంగా నిందితుడు నిర్దోషిగా బయటపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని విమర్శించారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో దేవాలయాలపై విగ్రహాలపై దాడులు అధికంగా పెరిగాయని, ప్రభుత్వాలు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు .గతంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారతదేశం ముస్లింల దేశమని, ఈ దేశంలోని వనరులపై మొదటి హక్కు ముస్లింలదేనని వ్యాఖ్యానించడం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రోత్సహించడం లాంటిదని అన్నారు. అన్యమతస్తులు కేవలం హిందూ దేవాలయాలపై మాత్రమే దాడులు చేస్తున్నారని ఒకవేళ దాడులకు పాల్పడేవారు మతిస్థిమితం లేని వారైతే చర్చిల మీద, మసీదుల మీద ఎందుకు దాడులు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సంతోషిమాత ఆలయంలో విగ్రహ ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు భూపతి జనార్ధన్ మండల నాయకులు సంగ వెంకటగిరి, దశ్ ముఖ్, శివకుమార్, రామగిరి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.





ధర్మపురిలో గోదావరి పుష్కరాల ఘాట్ల నిర్మాణ పనులను పరిశీలన

అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 3.

ధర్మపురి పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న ఘాట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ శనివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఘాట్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్మపురిలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, పారిశుధ్య ఏర్పాట్లు, పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఇతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. తదుపరి ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. డయాలసిస్ సేవలు, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి చికిత్స పొందుతున్న రోగుల వివరాలు, రోగుల జాబితా, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, ధర్మపురి తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత మొక్కల పంపిణీ ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 3.

జగిత్యాల పట్టణం యందు శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో శనివారం వార్డ్ కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు ఆధ్వర్యంలో వార్డు లోని ప్రజలకు ఉచిత మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలో ?పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదలే లక్ష్యంగా చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో వార్డు ప్రజలు విశేషంగా స్పందించారని, పెద్ద ఎత్తున యువతులు, మహిళలు, స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) ప్రతినిధులు తరలివచ్చి వివిధ రకాల మొక్కలను స్వీకరించారని . వార్డులో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నాటిన మొక్కలను సంరక్షించి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని కోరారు.



అధ్యాపకుడికి ఆసరా ప్రాణదాత అవార్డు

25 సార్లు రక్తదానం.. విద్యార్థులను రక్తదానానికి

ప్రోత్సహిస్తున్న బండి సంపత్ కుమార్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 03

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌కు చెందిన వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి, అకాడమిక్ కోఆర్డినేటర్ బండి సంపత్ కుమార్కు 'ఆసరా ప్రాణదాత' అవార్డు లభించింది. కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఈ పురస్కారం అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. కళాశాలలో నిర్వహించే రక్తదాన శిబిరాల్లో విద్యార్థులను స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు సంపత్ కుమార్ నిరంతరం ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఆయన స్వయంగా ఇప్పటివరకు 25 సార్లు రక్తదానం చేసి, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. రక్తదానం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు, స్వచ్ఛంద రక్తదానం ప్రాధాన్యతను వివరించడంలో సంపత్ కుమార్ చేస్తున్న కృషిని కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. యువతలో రక్తదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న బండి సంపత్ కుమార్ను కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్. శ్రీనివాస్, ఏవో బి. శ్రావణ్ కుమార్, కామర్స్ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డా. ఆర్. గోపి కృష్ణతో పాటు అధ్యాపక బృందం అభినందించింది. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

మహిళను వివస్త్రను చేసి బౌన్సర్ల దాడి

నైట్‌క్లబ్‌లో ఒక మహిళను వివస్త్రను చేసి, దారుణంగా ప్రవర్తించిన ఘటన అస్సాంలోని ఖానాపర ప్రాంతంలో చోటుచేసుకుంది. బౌన్సర్లు ఒక మహిళను వివస్త్రను చేసి ఆమెను కొడుతున్న ఘటన లోకల్స్ కేఫ్ అండ్ లాంజ్‌లో జరుగగా, దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమంలో వైరల్ అవుతున్నాయి. పార్కింగ్ ప్రాంతంలో ఒక మహిళ నగ్నంగా పడిఉండగా, చుట్టుపక్కల బౌన్సర్లు నిలుచుని ఉన్నారు. దీనిని సుమోటాగా కేసు నమోదు చేసిన పోలీసులు క్లబ్ మేనేజర్, ముగ్గురు మహిళలు సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు.



సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం

నర్సంపేట అక్టోబర్ 3 ప్రజా తీర్పు ప్రతినిధి

పి ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అమీనాబాద్ లో సైబర్ సెక్యూరిటీ మీద అవగాహన కార్యక్రమం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ– ఫాస్ట్ బేగంబజార్ కు చెందిన కానిస్టేబుల్ అర్పిత మోడల్ స్కూల్ వ్యవస్థలోనే చదువుకొని విజయవంతంగా కానిస్టేబుల్ బాధ్యతలను నిర్వహిస్తూ ఆమె ఉద్యోగ జీవితంలో ఎదుర్కొంటున్న అనుభవాలను విద్యార్థినీ విద్యార్థులతో పంచుకోవడం జరిగింది ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలు బాగా మోసాలకు గురి అవుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు కాబట్టి ఏ ఏ విషయాల్లో మోసాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందో విద్యార్థినీ విద్యార్థులకు అర్పిత వివరించడం జరిగింది ప్రధానంగా అపరిచిత పిడిఎఫ్ లు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ అటెండ్ చేయకూడదని వ్యక్తిగత వివరాలను అపరిచిత వ్యక్తులకు పంపించకూడదని, ఆన్లైన్లో గేమ్స్ మరియు బెట్టింగులు ఆడకూడదని, అపరిచిత వ్యక్తులకు ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించకూడదని, ఓటిపి వివరాలు బ్యాంకులు కానీ పోలీస్ వాళ్ళు కానీ ఎవరు అడగరని ఎవరికి పంపించకూడదని మోసం జరిగితే ఒక గంటలోపు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని లేదా 1930 నెంబర్ కు కాల్ చేసి చెప్పాలని అది గోల్డెన్ పిరియడ్ అని ఆమె విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి ఉపాధ్యాయ బృందం 10 తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఊపందుకున్న ఆర్టీసీ ఎన్నికల ప్రచారం

- జేఏసీ కూటమిని గెలిపించాలని కోరిన ఈదుల వెంకన్న, మౌలానా

కోరుట్ల అక్టోబర్ 03 (ప్రజాతీర్పు)

ఈనెల 9వ తేదీన జరగనున్న ఆర్టీసీ రాష్ట్ర, డిపో సెక్రెటరీల ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల ఆర్టీసీ డిపోలో శనివారం జేఏసీ కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈదుల వెంకన్న, మౌలానా ఆధ్వర్యంలో డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లను కలిసి కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ కూటమి ముందుండి పోరాడుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, ఉద్యోగుల భద్రత తదితర ప్రధాన డిమాండ్ల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అభ్యర్థికి బస్సు గుర్తుపై, డిపో, రీజినల్ సెక్రెటరీ అభ్యర్థులకు నిచ్చెన గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగులను కోరారు.కోరుట్ల ఆర్టీసీ డిపోలో మొత్తం 190 ఓట్లు ఉన్నాయని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ కూటమికి మద్దతు ఇచ్చేలా స్థానిక నాయకులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు కోరుట్ల ఆర్టీసీ డిపో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రెడ్డిసంఘం మహిళా ఉపాధ్యక్షురాలు గా నియామక పత్రం అందు కున్న అల్లురాణిరెడ్డి ..

శేరిలింగంపల్లి , అక్టోబరు 03 ప్రజా తీర్పు

తెలంగాణ రెడ్డి సంఘం మహిళా ఉపాధ్యక్షురాలుగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కొండాపూర్ డివిజన్‌ఆనంద్ నగర్ కాలనీకి చెందిన అల్లురాణి రెడ్డి ని తెలంగాణరాష్ట్ర కమిటీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లురాణి రెడ్డి మాట్లాడుతూ నాకుఇచ్చినటువంటి బాధ్యతలు రెడ్డి సంఘం కి వన్నె తెచ్చేలా నేనువిధులుసక్రమంగా నిర్వహిస్తాను అని అలాగే రెడ్డి సామాజిక ప్రజలు నా దగ్గరికి వచ్చి ఎటువంటి సమస్యలైనా తెలియజేస్తే వాటిని నేను సంఘం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను.అలాగే నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యవర్గం కమిటీకి అలాగే నాతోటి కలిసి వచ్చిన ప్రజలు నాయకులు, అభిమానుల కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ పదవి అక్టోబర్ 2, 2026 సంవత్సరం నుండి రెండు సంవత్సరాల పాటు అక్టోబర్ 2, 2028 సంవత్సరం వరకు ఈ పదవిలో కొనసాగుతాను అని ఆమె తెలిపారు.

రెండో రోజు హోరాహోరీగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) అక్టోబర్ 3



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు శనివారం హోరాహోరీగా కొనసాగుతున్నాయి. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు ప్రతిభను చాటుతూ ఉత్కంఠభరితంగా తలపడుతున్నారు. ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు జట్లు వ్యూహాత్మకంగా ఆడుతుండటంతో పోటీలు ఆసక్తికరంగా మారాయి. క్రీడాకారుల కూతలు, ప్రేక్షకుల కేరింతలతో మైదానం సందడిగా కనిపించింది...

చిట్టీలు, అధిక రాబడి పేరుతో కోట్ల రూపాయలు వసూళ్లు -ఇద్దరు అరెస్ట్..

– డి.ఎస్.పి ప్రసన్నకుమార్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్ , ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 3



చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలో చిట్టీలు, డెయిలీ కలెక్షన్లు, అధిక రాబడుల పేరుతో ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన దానిపై చివ్వెంల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఈ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అతని భార్యను చివ్వెంల పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్ కేసు వివరాలు, నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ వి. మహేష్, ఎస్ఐ వెంకన్న పాల్గొన్నారు. చివ్వెంల మండలం యెనగండి తండాకు చెందిన బానోత్ రాజు (44), ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తన భార్య బానోతు అనూష (33) సహకారంతో 2015 నుంచి డెయిలీ కలెక్షన్లు, చిట్టీల వ్యాపారం నిర్వహించినట్లు దర్యాప్తులో వెల్లడైంది అని డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. అధిక రాబడులు, నెలవారీ చెల్లింపులు ఇస్తామని నమ్మించి ప్రజలు, తోటి ఉద్యోగులు, పరిచయస్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే భూములు కొనుగోలు చేస్తున్నట్లు నమ్మించి పలువురి నుంచి నగదు తీసుకున్నట్లు, చిట్టీల గడువు పూర్తైనప్పటికీ డబ్బులు తిరిగి చెల్లించకుండా మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది. సేకరించిన మొత్తంలో కొంత భాగాన్ని వ్యక్తిగత అవసరాలు, ఆస్తుల కొనుగోలుకు వినియోగించగా, మిగిలిన మొత్తాన్ని సుమారు 500--600 మందికి రూ.10,000 నుంచి రూ.2 లక్షల వరకు నెలకు 10 శాతం వరకు అధిక వడ్డీకి అప్పుగా ఇచ్చినట్లు గుర్తించడం జరిగినదని డిఎస్పీ తెలిపారు.

కేసులో ఇప్పటివరకు గుర్తించిన ఆర్థిక వివరాలు

– బాధితుల నుంచి సేకరించిన మొత్తం: రూ.6,24,50,000/– తిరిగి చెల్లించిన మొత్తం: రూ.3,18,54,000/– ఇంకా చెల్లించాల్సిన బకాయిలు: రూ.3,05,96,000/– నిందితుల నుంచి స్వీకరించిన మొత్తాలు, తిరిగి చెల్లింపులు, ప్రామిసరీ నోట్లు, చెక్కులు, బాండ్లు, భూముల లావాదేవీలకు సంబంధించిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

అరెస్టయిన నిందితులు:

1. బానోత్ రాజు,, వయస్సు 44 సంవత్సరాలు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు. 2. బానోతు అనూష, భర్త: రాజు, వయస్సు 33 సంవత్సరాలు, గృహిణి. ఇద్దరినీ అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నారు. ఇతర బాధితులు పోలీసులను సంప్రదించాలి.. బానోత్ రాజు, బానోతు అనూష చేతిలో మోసపోయిన ఇతర బాధితులు ఎవరైనా ఉంటే, తమ వద్ద ఉన్న ఆధారాలతో వెంటనే చివ్వెంల పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. ప్రజలను అధిక రాబడులు, చిట్టీలు, పెట్టుబడుల పేరుతో మోసగించేందుకు ప్రయత్నించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన సీఐ జి. రాజశేఖర్, ఎస్ఐలు వి. మహేశ్వర్, వెంకన్నతో పాటు సిబ్బంది జనార్దన్ రెడ్డి, వెంకటేష్‌లను అధికారులు అభినందించారు.



సహారా బాధితులను ఆదుకోవాలని రేపు కరీంనగర్ పర్యటనకు వస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా కు బాధితుల విజ్ఞప్తి

(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల ప్రతినిధి) అక్టోబర్ 03

కాయ కష్టం చేసి , కూలి నాలి చేసి రేపటి భవిష్యత్తు కోసం, పిల్లల చదువులకు , పెళ్లిళ్ల కోసం , చిన్న గూడు కట్టుకోవడానికి కష్టపడి కూడపెట్టుకున్న ప్రతి రూపాయిని సహారా ఇండియా సంస్థ లో డిపాజిట్ చేసి, కాల పరిమితి దాటిపోయి 3-4 ఏళ్లు గడుస్తున్నా మా డిపాజిట్ డబ్బులు వెంటనే చెల్లించే విధంగా రేపు కరీంనగర్ పర్యటనకు వస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా వారిని మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సహారా బాధితుల సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో సహారా బాధితుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 13 కోట్ల సహారా బాధితులకు 2 లక్షల కోట్ల రిఫండ్ చేయాల్సి ఉన్నప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా మా డబ్బులు మాకు చెల్లించకపోవడం మూలన ఎంతో మంది ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకున్నారని , అదే విధంగా సహారా సంస్థ లో విధులు నిర్వహించిన 16 లక్షల మంది సిబ్బంది ఎదురుకునే సమస్యలను కూడా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పరిష్కరించ గలరని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు , అసంఘటిత రంగ కార్మికులు, చిరు వ్యాపారులస్తులు, పేద మధ్య తరగతి ప్రజలు, కోట్లాది మంది సహారా ఇండియా సంస్థ లో కోట్లాది రూపాయలు డిపాజిట్ చేసి కాల పరిమితి దాటిన మా డబ్బులను మాకు వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని కోరినారు. రాష్ట్ర జిల్లా కు సంబంధించిన బీజేపీ నాయకులు , ఎంపీ , ఎంఎల్ఏ లు సహారా బాధితుల సమస్యను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వారి దృష్టికి తీసుకెళ్లి సహారా బాధితుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా సహారా బాధితుల ఐక్యత వర్ధిల్లాలి అని సహారా బాధితులను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదుకోవాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో సహారా బాధితులు గజెల్లి వెంకటయ్య, పులి కృష్ణ , సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్, మురహరి , ఆర్ రమేష్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్చరిక బోర్డుల్లేవు.. వాహనదారులకు తిప్పలే

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వస్తున్న వాహనదారులు..
- సొంత ఖర్చుతో సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన సామాజిక కార్యకర్త

సూరారం, అక్టోబర్ 3 ప్రజా తీర్పు

రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా.. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూరారం ఎక్స్‌రోడ్ నుంచి బౌరంపేట్, శంబిపూర్ , ఐడీఏ బొల్లారం, మియాపూర్ వైపు వెళ్లే మార్గంలో సూరారం గ్రామం విశ్వకర్మ కాలనీ ప్రాంతం దాటిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. కాగా పనులు జరుగుతున్న విషయాన్ని ముందుగానే తెలియజేసే సూచికలు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో భారీ వాహనాలతో పాటు చిన్న వాహనాలు సైతం సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనదారుల ఇబ్బందులను గమనించిన మాజీ లారీ యజమాని, నార్త్ రన్ సిటీ ఇసుక లారీల సంఘం మాజీ కార్యదర్శి, సామాజిక--పర్యావరణ కార్యకర్త రవీందర్ ముదిరాజ్ స్పందించారు. అధికారుల కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతో మూడు సూచిక బ్యానర్లు ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు. సూరారం చౌరస్తా నుంచి కట్టమైసమ్మ ఆలయం--బహదూర్పల్లి ఎక్స్‌రోడ్ చౌరస్తా వరకు వెళ్లి ఎడమవైపు తిరిగి బౌరంపేట్, ఐడీఏ బొల్లారం, బాచుపల్లి వైపు వెళ్లాలని వాహనదారులకు సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, బాబు, నవీన్‌కుమార్,కార్తీక్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తాము ఇబ్బంది పడుతున్నా ప్రజల భద్రత కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంపై స్థానికులు, వాహనదారులు రవీందర్ ముదిరాజ్‌ను అభినందించారు. ఇలాంటి బాధ్యతాయుతమైన వ్యక్తులు ఉన్నంతకాలం ప్రజా ప్రయోజనం, న్యాయం బతికే ఉంటాయి అంటూ ఆయన సేవలను కొనియాడారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమీక్ష

- పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రుల సూచన

హుస్నాబాద్ అక్టోబర్ 03 రవీందర్ ప్రజా తీర్పు



గౌరవెల్లి రిజర్వాయర్ పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి తో మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, పర్యావరణ అనుమతులు, కాలువల పనులు, సవరించిన అంచనాలపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించగా అధికారులు సమగ్రంగా వివరించారు. గౌరవెల్లి రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 17 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలను మంత్రులు అధికారులకు సూచించారు. వివాహిత కుమార్తెలకు పునరావాస ప్రయోజనాలు, పాత మరియు కొత్త ముంపు ప్రాంతాల పరిధిలోని కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు. 2007 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు కు శంకుస్థాపన జరిగింది. 2013 నాటికి సుమారు 57 శాతం పనులు పూర్తయ్యాయి. అనంతరం వివిధ పరిపాలనా కారణాలతో భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరిగింది. 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేసి కాలువల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయడం జరిగింది. కాగా గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన తాజా పర్యావరణ అనుమతులు అంశంపై సమావేశంలో చర్చించగా కేంద్ర సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన తాజా పర్యావరణ అనుమతులు పొందేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అధికారులు తెలిపారు. ప్రతిపాదనలు కూడా పరిశీలన ఉన్నాయని వివరించారు.భూ సేకరణ, పునరావాసం, ధరల పెరుగుదల తదితర కారణాల నేపథ్యంలో సవరించిన అంచనాలను ప్రభుత్వానికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పనులకు పరిపాలన అనుమతులు పొందిన అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. అయితే పర్యావరణ అనుమతులు, ప్రభుత్వ అనుమతులు పొందిన వెంటనే గౌరవెల్లి రిజర్వాయర్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసే దిశగా ముందుకు సాగాలని మంత్రి స్పష్టం చేశారు. దీంతో గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు మార్గం సుగమం కానుంది. అలాగే కాలువల ప్రక్రియ కూడా వేగవంతం కానుంది.

అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికలు

- కాంగ్రెస్‌లో మెజారిటీ మారితే
- భారత్--అమెరికా సంబంధాలపై ఎలాంటి ప్రభావం?

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్)

అక్టోబరు 03



అమెరికా రాజకీయాల్లో నవంబర్ 3న జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికలు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇవి అధ్యక్ష ఎన్నికలు కావు. అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో జరుగుతున్న ఈ ఎన్నికలు ఆయన మిగిలిన పదవీకాలంలో అధికార సమీకరణాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ, సెనేట్‌లో మెజారిటీ ఏ పార్టీకి వస్తుందన్నదే కీలక అంశం. అమెరికా అధ్యక్ష వ్యవస్థను భారత పార్లమెంటరీ వ్యవస్థతో పోల్చితే ఈ ఎన్నికల ప్రాధాన్యత మరింత స్పష్టమవుతుంది. భారత్‌లో లోక్‌సభలో మెజారిటీ కోల్పోతే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా ఇబ్బందుల్లో పడుతుంది. కానీ అమెరికాలో అధ్యక్షుడి పార్టీ కాంగ్రెస్‌లో మెజారిటీ కోల్పోయినా అధ్యక్షుడు పదవిని కోల్పోరు. ట్రంప్ 2029 జనవరిలో తన ప్రస్తుత పదవీకాలం ముగిసే వరకు అధ్యక్షుడిగానే కొనసాగుతారు. అయితే ఆయన తీసుకునే నిర్ణయాలకు కాంగ్రెస్ సహకారం అవసరమయ్యే రంగాల్లో పరిస్థితులు మారవచ్చు. ప్రస్తుతం అమెరికా సెనేట్‌లో రిపబ్లికన్లకు 53 స్థానాలు, డెమోక్రాట్లకు 45 స్థానాలు ఉండగా, ఇద్దరు స్వతంత్ర సెనేటర్లు డెమోక్రాట్లతో కలిసి కాక్‌సస్ చేస్తున్నారు. ఈ ఎన్నికలలో సెనేట్‌లోని ప్రస్తుత పార్టీ సమీకరణాన్ని మార్చగల పోటీలు జరుగుతున్నాయి. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో మొత్తం 435 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ సభలో మెజారిటీ మారితే అధ్యక్షుడి శాసన కార్యక్రమం, ప్రభుత్వ నిధుల విషయంలో కాంగ్రెస్‌తో సంబంధాలు, పరిపాలనపై పర్యవేక్షణ వంటి అంశాల్లో మార్పులు రావచ్చు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుతున్న సమయంలో జాతీయ స్థాయి కొన్ని పోలింగ్ సంస్థలలో డెమోక్రాట్లకు కాంగ్రెస్ సాధారణ బ్యాలెట్ ప్రశ్నలో ఆధిక్యం కనిపిస్తోంది.

మిడ్‌టర్మ్ ఎన్నికల ప్రాధాన్యత

రిపబ్లికన్లు రెండు సభల్లోనూ తమ మెజారిటీని కొనసాగిస్తే ట్రంప్ పరిపాలనకు కాంగ్రెస్‌లో శాసనపరమైన మద్దతు కొనసాగుతుంది. పన్నులు, ప్రభుత్వ వ్యయం, బడ్జెట్, రక్షణ, వాణిజ్యం వంటి అంశాల్లో తన విధానాలను అమలు చేయడానికి అధ్యక్షుడికి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఉంటుంది. అయితే రిపబ్లికన్ మెజారిటీ ఉన్నప్పటికీ ప్రతి అంశంలో పార్టీ సభ్యులంతా ఒకే విధంగా ఓటు వేస్తారని చెప్పలేం. కాంగ్రెస్‌లో పార్టీ అంతర్గత విభేదాలు కూడా కీలకంగా ఉంటాయి.అదే సమయంలో డెమోక్రాట్లు హౌస్‌లో మెజారిటీ సాధిస్తే పరిస్థితి గణనీయంగా మారుతుంది. అధ్యక్షుడి పరిపాలనపై కాంగ్రెస్ కమిటీల పర్యవేక్షణ పెరగవచ్చు. వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రభుత్వ నిధుల వినియోగం, పరిపాలనా నిర్ణయాలపై విచారణలు, పత్రాలు కోరడం, అధికారులను కాంగ్రెస్ ముందు హాజరుపరచడం వంటి అధికారాలను హౌస్ కమిటీలు వినియోగించే అవకాశం ఉంటుంది. ప్రస్తుత విశ్లేషణలు కూడా డెమోక్రాట్లు హౌస్‌ను గెలుచుకుంటే ట్రంప్ పరిపాలనపై విచారణలు, పర్యవేక్షణ ప్రయత్నాలు పెరగవచ్చని పేర్కొంటున్నాయి. అయితే హౌస్ డెమోక్రాట్ల చేతికి వెళ్లినంత మాత్రాన ట్రంప్ అధ్యక్ష పదవి పోదు. అమెరికా అధ్యక్షుడిని కాంగ్రెస్ సాధారణ అవిశ్వాస తీర్మానంతో తొలగించలేదు. అభిశంసన ప్రక్రియకు హౌస్, సెనేట్ రెండింటికీ వేర్వేరు పాత్రలు ఉన్నాయి. అందువల్ల హౌస్‌లో ప్రతిపక్ష మెజారిటీ అంటే అధ్యక్షుడి పదవి కోల్పోవడం కాదు; ఆయన పరిపాలనపై కాంగ్రెస్ పర్యవేక్షణ, రాజకీయ ఒత్తిడి పెరగడం అనే అర్థంలో చూడాలి.

సెనేట్ పరిస్థితి మరింత ప్రత్యేకమైనది

అమెరికా అధ్యక్షుడు చేసే అనేక ఉన్నతస్థాయి నియామకాలకు సెనేట్ ఆమోదం అవసరం. అందువల్ల సెనేట్ నియంత్రణ డెమోక్రాట్లకు మారితే ట్రంప్ పరిపాలనకు కీలకమైన నియామకాల విషయంలో కాంగ్రెస్‌తో చర్చలు, రాజకీయ ప్రతిఘటన పెరిగే అవకాశం ఉంటుంది. అదే సమయంలో రిపబ్లికన్లు సెనేట్ ఆధిపత్యాన్ని కొనసాగిస్తే అధ్యక్షుడి నియామకాలకు అనుకూలమైన పరిస్థితి కొనసాగుతుంది. రెండు సభలూ డెమోక్రాట్ల ఆధీనంలోకి వస్తే ట్రంప్ అధ్యక్షుడిగా కొనసాగుతూనే ప్రతిపక్షం ఆధీనంలోని కాంగ్రెస్‌తో పనిచేయాల్సి ఉంటుంది. అప్పుడు కొత్త చట్టాలు, బడ్జెట్, ప్రభుత్వ ఖర్చులు, విదేశీ సహాయం వంటి అంశాల్లో రాజీ అవసరం పెరగవచ్చు. కాంగ్రెస్‌లో ఇరుపక్షాల మధ్య విభేదాలు ఎక్కువైతే ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. ఇటీవలి విశ్లేషణలు ఎన్నికల తర్వాత అమెరికా రాజకీయాలు మరింత గ్రిడ్లోక్ , పరిమిత ద్వైపాక్షిక ఒప్పందాలు లేదా ట్రంప్ విధానాలకు కొనసాగుతున్న మద్దతు---ఈ మూడు మార్గాల్లో ఏదో ఒక దిశలో వెళ్లవచ్చని పేర్కొంటున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌తో వైట్‌హౌస్‌కు నిధుల విషయంలోనే విభేదాలు కనిపిస్తున్నాయి. సెప్టెంబర్ 28న ట్రంప్ పరిపాలన కాంగ్రెస్ ఇప్పటికే ఆమోదించిన సుమారు 810 మిలియన్ డాలర్ల ఆరోగ్యం, విద్య తదితర నిధులను రద్దు చేసే చర్యను ప్రకటించింది. దీనిపై రెండు పార్టీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఉదాహరణ అమెరికా రాజ్యాంగ వ్యవస్థలో అధ్యక్షుడు, కాంగ్రెస్ మధ్య నిధుల అధికారంపై ఏర్పడే ఘర్షణలకు ఒక తాజా ఉదాహరణగా నిలుస్తోంది. ఈ ఎన్నికల ప్రభావం అమెరికా అంతర్గత రాజకీయాలకే పరిమితం కాదు. ప్రస్తుతం ఇరాన్‌తో యుద్ధం, రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, చైనా--అమెరికా పోటీ, ఇంధన ధరలు, వాణిజ్య టారిఫ్‌లు వంటి అంశాలు అమెరికా విదేశాంగ విధానంలో కీలకంగా ఉన్నాయి.


ఇరాన్ విషయంలో ట్రంప్ కఠిన వైఖరి

ఐక్యరాజ్యసమితిలో ఇటీవల చేసిన ప్రసంగంలో ట్రంప్ ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలకు అవకాశం ఉన్నప్పటికీ, అమెరికా సైనిక శక్తిని ఉపయోగించే హెచ్చరికను కూడా కొనసాగించారు. ఇరాన్ యుద్ధం కారణంగా పెరిగిన ఇంధన ధరలు అమెరికా ఆర్థిక వ్యవస్థపైనా, ఓటర్ల అభిప్రాయాలపైనా ప్రభావం చూపుతున్న అంశంగా తాజా వార్తా నివేదికలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్‌లో అధికార సమీకరణ మారితే ఇరాన్‌పై విధించే ఆంక్షలు, సైనిక వ్యయం, విదేశీ సహాయం, యుద్ధానికి సంబంధించిన నిధులు వంటి అంశాల్లో అధ్యక్షుడికి కాంగ్రెస్‌తో మరింత చర్చ అవసరం కావచ్చు. అయితే విదేశాంగ, జాతీయ భద్రత రంగాల్లో అమెరికా అధ్యక్షుడికి ఉన్న కార్యనిర్వాహక అధికారాలు విస్తృతంగా ఉండటంతో కాంగ్రెస్ మారినంత మాత్రాన అమెరికా విదేశాంగ విధానం ఒక్కసారిగా పూర్తిగా మారిపోతుందని చెప్పడం సరైనది కాదు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలోనూ ఇదే పరిస్థితి

ఉక్రెయిన్‌కు అమెరికా సైనిక, ఆర్థిక సహాయం, రష్యాపై ఆంక్షలు, రష్యా చమురుపై చర్యలు వంటి అంశాల్లో కాంగ్రెస్‌కు కీలకమైన ఆర్థిక, శాసనపరమైన పాత్ర ఉంది. అందువల్ల కాంగ్రెస్‌లో పార్టీ సమీకరణం మారితే ఈ అంశాలపై చర్చ తీవ్రత మారవచ్చు. చైనా విషయంలో కూడా అమెరికా విధానం భారత్‌కు ఎంతో ముఖ్యమైనది. చిప్ టెక్నాలజీ, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు, తైవాన్, దక్షిణ చైనా సముద్రం, వాణిజ్య టారిఫ్‌లు, అరుదైన ఖనిజాలు వంటి అనేక అంశాల్లో అమెరికా--చైనా పోటీ కొనసాగుతోంది. ఈ రంగాల్లో అమెరికా కాంగ్రెస్ కూడా చట్టాలు, రక్షణ వ్యయం, వాణిజ్య విధానాల ద్వారా ప్రభావం చూపగలదు.

ఇక భారతదేశానికి ఈ ఎన్నికలు ప్రత్యేక ప్రాధాన్యత కలిగినవే. భారత్--అమెరికా సంబంధాలు ఇప్పుడు కేవలం దౌత్య సంబంధాలకు పరిమితం కాలేదు. వాణిజ్యం, టారిఫ్‌లు, రక్షణ సహకారం, ఇండో-- పసిఫిక్ వ్యూహం, చైనా అంశం, రష్యా చమురు, ఐటీ, వీసాలు, సెమీకండక్టర్లు వంటి అనేక రంగాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకంగా మారాయి. ప్రత్యేకంగా రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసే చమురు విషయంలో అమెరికా విధానం భారత ఆర్థిక ప్రయోజనాలపై ప్రభావం చూపగలదు. అదే సమయంలో చైనాను ఎదుర్కొనే ఇండో-- పసిఫిక్ వ్యూహంలో భారత్‌కు అమెరికా ఇస్తున్న ప్రాధాన్యత కూడా భవిష్యత్ సంబంధాల్లో ముఖ్యమైన అంశంగా ఉంటుంది.అమెరికా ఇమ్మిగ్రేషన్ విధానం కూడా భారతీయులకు ముఖ్యమైనది. అమెరికాలో పెద్ద సంఖ్యలో భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులు, వృత్తి నిపుణులు ఉన్నందున వీసా విధానాలు, హెచ్-1బి వంటి కార్యక్రమాలపై కాంగ్రెస్‌లో జరిగే చర్చలను భారత్‌లోని ప్రజలు కూడా ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇక్కడ అమెరికా కాంగ్రెస్‌ను భారత పార్లమెంటుతో పోల్చడం ఆసక్తికరం. అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌ను భారత లోక్‌సభతో, సెనేట్‌ను రాజ్యసభతో కొంతవరకు పోల్చవచ్చు. రెండు దేశాల్లోనూ రెండు సభల పార్లమెంటరీ వ్యవస్థ ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్మాణం మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. భారత్‌లో ప్రధానమంత్రి, మంత్రివర్గం లోక్‌సభలో మెజారిటీపై ఆధారపడి ఉంటారు. లోక్‌సభలో ప్రభుత్వం మెజారిటీ కోల్పోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అమెరికాలో మాత్రం అధ్యక్షుడు కాంగ్రెస్‌కు నేరుగా ఎన్నికవుతారు. కాబట్టి అధ్యక్షుడి పార్టీ హౌస్‌లో లేదా సెనేట్‌లో మెజారిటీ కోల్పోయినా అధ్యక్షుడు తన పదవిలో కొనసాగుతారు. ఇదే కారణంగా అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికలను భారతదేశంలోని లోక్‌సభ ఎన్నికలతో నేరుగా పోల్చకూడదు. భారతదేశంలో లోక్‌సభ మెజారిటీ అంటే ప్రభుత్వ ఏర్పాటు, ప్రభుత్వ మనుగడకు ప్రత్యక్ష సంబంధం. అమెరికాలో కాంగ్రెస్ మెజారిటీ అంటే అధ్యక్షుడి చట్టాలు, బడ్జెట్, నియామకాలు, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఆయనకు లభించే రాజకీయ మద్దతు లేదా ప్రతిఘటనకు సంబంధం. అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల ప్రభావాన్ని కేవలం "ట్రంప్‌కు అనుకూలమా, వ్యతిరేకమా?" అనే ఒకే ప్రశ్నతో చూడటం కంటే, వైట్‌హౌస్--కాంగ్రెస్ మధ్య అధికార సమతుల్యం ఎలా మారుతుంది? అనే ప్రశ్నతో చూడటం సముచితం. రిపబ్లికన్లు రెండు సభల్లోనూ మెజారిటీ కొనసాగిస్తే ట్రంప్ శాసన కార్యక్రమాలకు కాంగ్రెస్ మద్దతు కొనసాగే అవకాశం ఉంటుంది. డెమోక్రాట్లు ఒక సభను గెలిస్తే చట్టాలు, బడ్జెట్, ప్రభుత్వ పర్యవేక్షణలో అధ్యక్షుడితో కాంగ్రెస్ మధ్య చర్చలు, విభేదాలు పెరగవచ్చు. రెండు సభలూ ప్రతిపక్షం ఆధీనంలోకి వస్తే ఈ పరిస్థితి మరింత స్పష్టంగా కనిపించవచ్చు. అయితే విదేశాంగ, జాతీయ భద్రత వంటి రంగాల్లో అధ్యక్షుడి స్వతంత్ర అధికారాలు కొనసాగుతాయి. అందుకే ఈ నవంబర్ 3 ఎన్నికలు అమెరికాకు మాత్రమే కాకుండా ప్రపంచానికి కూడా ప్రాధాన్యమైనవి. ఇరాన్‌లో యుద్ధం, రష్యా--ఉక్రెయిన్ సంక్షోభం, చైనా--అమెరికా పోటీ, ప్రపంచ ఇంధన ధరలు, వాణిజ్య విధానాలు, భారత్--అమెరికా సంబంధాలు వంటి అంశాల్లో అమెరికా తీసుకునే నిర్ణయాలను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. చివరికి ఈ ఎన్నికలు ట్రంప్ అధ్యక్షుడిగా కొనసాగుతారా లేదా అన్నది నిర్ణయించవు. కానీ ఆయన మిగిలిన పదవీకాలంలో కాంగ్రెస్‌తో ఎంత బలంగా, ఎంతవరకు సహకారంతో పనిచేయగలరన్న దానిపై మాత్రం ప్రభావం చూపగలవు. అందుకే 2026 మిడ్‌టర్మ్ ఎన్నికలు అమెరికా రాజకీయాల్లోనే కాకుండా ప్రపంచ రాజకీయాల్లోనూ ఒక కీలక మలుపుగా నిలిచే అవకాశం ఉంది.



గ్రామ అభివృద్ధి, సేవ కార్యక్రమాలలో మండలంలోనే ముందజలో శ్రీరాములపల్లి సర్పంచ్ -సల్లూరి శోభన్ గౌడ్

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్)అక్టోబర్ 03

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ మరోసారి ఉదారత చాటుకున్నారు.. ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ఏ సమస్య ఉన్న ముందుండి వెంటన్నే పరిష్కరిస్తూ, సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరి పాఠశాల లో ఉపాధ్యాయుల కొరత ఉందని వీజూ గారు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలపడంతో తన స్వంత ఖర్చులతో వాలంటరీ టీచర్ ను పెట్టి ఈరోజు జీతం ఇవ్వడం జరిగింది.పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలను సందర్శిస్తూ పిల్లలకు విద్య, వసతులు, మరియు మధ్యాహ్న భోజనం పరిశీలుస్తూ ప్రజలమన్ననలు పొందుతున్నారు..సర్పంచ్ స్వంతంగా వాలంటీరికి జీతం ఇవ్వడంతో గ్రామంలోని ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి , వార్డు మెంబెర్స్ తరాల పుల్లయ్య, రెవెళ్ల సూర్య మరియు గ్రామ పాలకవర్గం, గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. సేవకార్యక్రమంలో భాగంగా ఈనెల 05 తేదీ సోమవారం రోజున కంటి చూపుతో బాధబడుతున్న గ్రామ ప్రజల కొరకు, మరియు పరిసర గ్రామాల ప్రజల కొరకు లయన్స్ క్లబ్ గొల్లపల్లి గార్లను సంప్రదించి ఉచిత కంటి వైద్య శిభిరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు వినియోగించికోవాలని సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ తెలిపారు..



రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో రెండు లక్షల 50 వేల ఎల్‌ఓసి చెక్ అందజేత

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) అక్టోబర్ 03

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఏడు మోటలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇరవేణి రాజమల్లు గారి సతీమణి ఈరవేణి లక్ష్మి కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి గారు మరియు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రెండు లక్షల 50 వేల చెక్కును సాంక్షన్ చేశారు ఆ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి గారు పెగడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఏడు మోటలపల్లి సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి సర్పంచులు సంధి రాజమణి మల్లారెడ్డి, బండారి మనమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అజ్మీర రజిత కుమార్ నాయక్ పెంజర్ల మహేష్ సలిందుల రవి ఈరవేణి రమేష్ చిలువేరి శ్రీనివాస్ మేక అనంతరెడ్డి ఓరుగల కొమరయ్య ఉమ్మెత్తుల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



బండి సంపత్ కుమార్ కు ప్రాణదాత అవార్డు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు

బ్యూరో చీఫ్ కరీంనగర్) అక్టోబర్ 03

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ , పిజి కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి , అకాడమిక్ కోఆర్డినేటర్ బండి సంపత్ కుమార్ కు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసరా ప్రాణదాత 2026 అవార్డును ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. సంపత్ కుమార్ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో విద్యార్థులను రక్తదానం పట్ల ప్రోత్సహిస్తూ, తాను స్వయంగా 25 సార్లు ఆపద సమయంలో రక్తదానం చేసినందుకుగాను జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసరా ప్రాణదాత అవార్డు గ్రహీత బండి సంపత్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏవో బి శ్రావణ్ కుమార్, కామర్స్ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ గోపి కృష్ణ, అధ్యాపక బృందం అభినందించారు.

వన్యప్రాణుల సంరక్షణకు బలమైన అడుగు!శాంతివనం అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమం.

- ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సహకారంతో పాముల సంరక్షణపై ప్రత్యేక అవగాహన.

మేడిపల్లి, అక్టోబర్ 3. (ప్రజాతీర్పు)



మేడిపల్లి:వన్యప్రాణి వారోత్సవాలు--2026లో భాగంగా మేడిపల్లి ఉప్పల్ రేంజ్ పరిధిలోని శాంతివనం అర్బన్ ఫారెస్ట్ పార్క్లో స్నేక్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాముల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.పాముల జాతులు, వాటి జీవన విధానం, పాములను చూసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాముకాటుకు గురైన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై నిపుణులు వివరించారు. పాములను చంపకుండా వాటి సంరక్షణకు సహకరించాలని సూచించారు. పాములు పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.వన్యప్రాణుల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.అటవీ శాఖ సిబ్బంది, ప్రకృతి ప్రేమికులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొని పాముల సంరక్షణపై అవగాహన పెంచుకున్నారు.



ఓబీసీ సెల్ పదవులకు దరఖాస్తులు స్వీకరించిన పీసీసీ

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు

బ్యూరో చీఫ్ కరీంనగర్) అక్టోబర్ 03

కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ - జిల్లా, అసెంబ్లీ, నగర, మండల, గ్రామ, డివిజన్ అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తులను శనివారం స్వీకరించారు. కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ పరిశీలకులుగా నియమితులైన చెట్కూరి కమలాకర్ యాదవ్, బొడ్డు రాకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా కరీంనగర్, హుజురాబాద్, మానకొండూర్, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ నేతల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గం, మండల అధ్యక్షులు, రాష్ట్ర సెల్ కమిటీలో పదవుల కోసం దరఖాస్తులు సమర్పించారు. ప్రధానంగా జిల్లా నుండి దాదాపు 20 మంది కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్ష పదవిని ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించినట్లు పీసీసీ పరిశీలకులు తెలిపారు.

బతుకమ్మ పండుగ ఏర్పాట్లు, పట్టణంలో కమిషనర్ విస్తృత పర్యటన

సిద్దిపేట, అక్టోబర్ 03 (ప్రజా తీర్పు)

బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ శనివారం విస్తృతంగా పరిశీలించారు. పట్టణంలోని పలు చెరువులు, ప్రధాన ప్రాంతాలు, కాలనీల్లో పర్యటిస్తూ పారిశుధ్యం, మౌలిక వసతులు, నీటి సరఫరా, డ్రైనేజీ తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువుల వద్ద బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన లింగారెడ్డిపల్లిలోని చింతల్ చెరువు, తిమ్మలకుంట చెరువులను, పట్టణంలోని ఎర్ర చెరువులను కమిషనర్ మల్లికార్జున్ క్షుణ్ణంగా పరిశీలించారు. చింతల్ చెరువు వద్ద ఉన్న ఎస్టీపీని కూడా పరిశీలించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని చెరువుల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పండుగకు సంబంధించి చేపట్టాల్సిన అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం లికోమటి చెరువు, రూబీ నెక్లెస్ రోడ్డుపై పరిశీలన. పట్టణంలోని కోమటి చెరువు, రూబీ నెక్లెస్ రోడ్డుపై ఏఈ పృథ్వి తో కలిసి కమిషనర్ పర్యటించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, అవసరమైన మౌలిక వసతుల ఏర్పాట్లు, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.



వార్డులలో పర్యటన..

8వ వార్డులోని సమీకృత మార్కెట్‌ను కమిషనర్ మల్లికార్జున్ సందర్శించారు. మార్కెట్‌కు సంబంధించిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



6న,మొక్కలు నాటే కార్యక్రమం సక్సెస్ చేయాలి

- ముఖ్యఅతిథిగా గవర్నర్ రాక
- బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

సిద్దిపేట, అక్టోబర్ 03 (ప్రజా తీర్పు)

సేవా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఈనెల 6న బూరుగుపల్లి నుంచి రామయంపేట వరకు నిర్వహించనున్న భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కోరారు.ఎంపీ రఘునందన్ రావు సూచన మేరకు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పార్టీ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వస్తున్నారని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ,పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.చెట్లు నాటడం తోపాటు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.కార్యక్రమంలో పార్టీ శ్రేణులు,ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అమిత్ షా ప్రోగ్రాంకు అందరూ హాజరు కావాలి. ఈనెల 4న తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి శివారులో నూతనంగా నిర్వహించిన అమూల్ పాల పరిశ్రమ శంకుస్థాపన చేయడానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నందున కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్ తోపాటు ఇతర నేతలు పాల్గొంటారని తెలిపారు.బిజెపి రాష్ట్ర,జిల్లా నాయకులు,కార్యకర్తలు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఎంపీ పిఆర్ఓ వంశీ,రామాయంపేట కౌన్సిలర్ శంకర్,పుల్లూరు రాజు,శ్రీనివాస్ గౌడ్,అమర్ తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం ద్వారా ఎదుగుదల

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు) అక్టోబర్ 3

గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఎదుగుదల జరుగుతుందని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ అన్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించగా సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పప్పులు,కోడిగుడ్లు, బాలామృతం ప్యాకెట్లు వినియోగించుకోవాలని గర్భవతులు బాలింతలకు ఆయన సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లల్లో సమగ్ర ఎదుగుదల జరుగుతుందని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఉప సర్పంచ్ పొన్నాల మణెమ్మ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు ఉన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)

(ఎలుక భగవాన్ యాదవ్ ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 03 :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఎండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం పి ఆర్ సి ప్రకటన చేయాలని ,317 జీవో వల్ల నష్టపోయిన బాధితులకు జీవో 190 ద్వారా సత్వర న్యాయం చేయాలని, పి.పి.ఎస్ విధానంపై వేసిన కమిటీని త్వరగా నియమించి,మూడు నెలల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని , అలాగే జీవో నెంబర్ 25 సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. అంతేకాకుండా కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ కేటాయించాలని, వారి సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించాలని డిప్యూటేషన్ విధానాన్ని రద్దుచేసి అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చుక్క మల్లికార్జున్, రామోజీ సత్యనారాయణ, సుబ్బని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

భారత సరిహద్దులో పాక్ పౌరుల కాల్చివేత..
భారత రాయబారికి పాక్ సమన్లు

పంజాబ్‌లోని భారత్–పాక్ సరిహద్దులో ఇద్దరు పాకిస్తాన్ చొరబాటుదారుల్ని భారత భద్రత బలగాలు (బీఎస్ఎఫ్) కాల్చిచంపిన సంగతి తెలిసిందే. శుక్రవారం జరిగిన ఈ ఘటనపై పాకిస్తాన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ పౌరుల్ని కాల్చి చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాకిస్తాన్.. భారత రాయబారికి సమన్లు జారీ చేసింది. ఇండియన్ డి అఫైర్స్‌గా పిలిచే డా.సత్యంజల్ పాండే ప్రస్తుతం పాకిస్తాన్, ఇస్లామాబాద్‌లో భారత రాయబారిగా ఉంటున్నారు.



హామాలి కార్మికులకు పని భద్రత కల్పించాలి

- 23న కరీంనగర్ లో హమాలీ కార్మికుల రాష్ట్ర సదస్సు
- ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) అక్టోబర్ 03

రాష్ట్రంలోని అన్ని సిమెంటు కంపెనీలు, గోదాములు, డీలర్ షాపులలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలు,డీలర్ షాప్ లపై ఉందని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు.హమాలీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర సదస్సును ఈ నెల 23న కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆ సదస్సు జయప్రదం చేయాలని శనివారం బొమ్మకల్ లోని సిమెంట్ గోదాముల వద్ద రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రం హమాలీ కార్మికులతో కలిసి సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని సిమెంటు గోదాములు డీలర్ షాపుల్లో సుమారు 20 వేలు మంది హమాలి కార్మికులు కూలి పని చేస్తూ నిత్యం జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. సిమెంటు కంపెనీలు ఆదానీ గ్రూప్ కంపెనీ రాష్ట్రంలోని అన్ని సిమెంట్ కంపెనీలను దత్తత తీసుకొని అంబుజా,అల్ట్రాటెక్, బిర్లా,శ్రీరామ్ తదితర కంపెనీలన్నీ జోన్లుగా విభజించి, జోన్ల వారిగా ఏజెంట్ ను పెట్టుకొని తక్కువ టెండర్ వేసిన వారికి ఏజెంట్ ఇవ్వడం, కంపెనీలు ఇష్టారాజ్యంగా టెండరు వేసుకొని హమాలీలకు తక్కువ కూలీ రెట్లు ఇవ్వడానికి,కూలి రేట్లు తగ్గించడానికి ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. ఏజెంట్లకు నచ్చినట్లు కూలి చేయకపోతే ఇతర రాష్ట్రాల కూలీలతో పనులు చేయించుకుంటామని బెదిరింపులకు గురిచేయడం, సమయానుకూలంగా పనులు చేయాలని వేధింపుల గురి చేయడం సరైంది కాదని సమ్మయ్య అన్నారు. ప్రభుత్వం, కార్మిక శాఖ జోక్యం చేసుకొని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలిరేట్లను పెంచి ఇప్పించే విధంగా చూడాలని,కార్మికులందరికీ ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ , సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏ కంపెనీ ఏజెంట్ అయిన కార్మిక శాఖ ద్వారా కూలీరేట్లను పెంచడానికి నూతన అగ్రిమెంట్ల చేసుకోవాలని లేని పక్షంలో, కొత్తవారిని పనికి పెట్టుకున్నా తిరుగుబాటు తప్పదని సమ్మయ్య హెచ్చరించారు. ఈ నెల 23న కరీంనగర్ జరిగే సదస్సును జయప్రదం చేయాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జంగం తిరుపతి యాదవ్ తో పాటు సిమెంట్ గోదాం హమాలీ నాయకులు బాగోతం వీరయ్య, నన్నవేని కొమురయ్య, నన్నవేని శ్రీనివాస్ పల్లేరుల రాములు దానవీని కొమురయ్య ఉపాధి శ్రీనివాస్ బోహిని ఐలయ్య దొంగల శ్రీనివాస్ ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

హుస్నాబాద్ అక్టోబర్ 03 రవీందర్ ప్రజా తీర్పు

రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జేఏసీ నాయకులు అన్నారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక కార్యక్రమాన్ని పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తున్న విధానాలు హమారా ప్రసాద్ రాసిన కల్పిత నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , సర్ పేరుతో ఎన్నికల కమిషన్ చేస్తున్న అక్రమాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే క్రమములో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య సదస్సును నిర్వహించడానికి ఏడు మండలాలలో వేదిక కమిటీలను ఎన్నుకోవాలని సమావేశం తీర్మానించింది. అందులో భాగంగా హుస్నాబాద్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్లు గాదపాక రవీందర్, సాపుల మంజుల, బత్తుల స్వరూప, జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి ,జెఎసి కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య ,సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిటి శివయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ ,హుస్నాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి అన్వర్ ,హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెన్న రాజు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జనగామ రాజ్ కుమార్, సిపిఐ నాయకులు కొయ్యడ కొమురయ్య, గూడ పద్మ, జంగ విజయ, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ ,నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమరయ్య, బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రామిరెడ్డి, బండి పుష్ప, జన జాగృతి కళా సమితి అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, ఓ యు జే సి వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్,జేఏసీ నాయకులు చెప్యాల ప్రకాష్, మార్క అనిల్ ,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలో పేలుడు.. ఐదుగురు మృతి

ఏపీలోని తిరుపతి జిల్లా శ్రీ సిటీలో ఉన్న ట్యాబ్లెట్లను తయారు చేసే టిల్ హెల్త్ కేర్ పరిశ్రమలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. బాయిలర్ పేలి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అక్కడే నైట్‌షిఫ్ట్‌లో ఉన్న ఇద్దరు కార్మికులు ప్రమాద ధాటికి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా.. వారిని స్థానిక తడ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా చనిపోయారు. మరో పదిమందికి తీవ్ర గాయాలు కాగా వారికి చికిత్స అందిస్తున్నారు.

బాధితులపై డిఎల్పీవో ఆగ్రహం

- విచారణ పేరుతో కాలయాపనపై గ్రామంలో తీవ్ర నిరసన!
- సమగ్ర విచారణ జరపకుండానే సంతకాల కోసం ఒత్తిడి
- అధికారి తీరుపై మండిపడుతున్న బానోజీపేట బాధితులులి
- ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగినా దక్కని న్యాయం

నర్సంపేట రూరల్,

అక్టోబర్ 03, ప్రజా తీర్పు ప్రతినిధి:

నర్సంపేట మండలం బానోజీపేట గ్రామంలో స్థానిక సమస్యలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బాధితులు సమర్పించిన వినతిపత్రంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే, ప్రశ్నించిన బాధితులపై నిరసన వ్యక్తం చేస్తూ దూషించడం పట్ల గ్రామంలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

అసలేం జరిగింది?

బానోజీపేట గ్రామానికి చెందిన కొందరు బాధితులు గ్రామపంచాయతీలోని కొన్ని అంశాలపై విచారణ జరిపి న్యాయం చేయాలని దిగువ స్థాయి అధికారుల నుండి డివిజనల్ పంచాయతీ అధికారి కి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు అందజేసిన సమయానికి స్పందించని అధికారులు, రెండు వారాల తర్వాత వెరిఫికేషన్‌కు వస్తామని చెప్పారు. అయితే, బాధితులకు ఎలాంటి



అధికారిక సమాచారం లేదా రశీదు ఇవ్వకుండా కేవలం గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా మౌఖికంగా వర్తమానం పంపడంతో బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

విచారణ చేయకుండా సంతకాల ఒత్తిడి:

??ఇటీవల గ్రామానికి వచ్చిన డిఎల్పీవో, పంచాయతీకి సంబంధించిన రికార్డులు, వెరిఫికేషన్ బుక్స్ అన్నింటినీ స్వాధీనం చేసుకుని, “వారం రోజుల్లో విచారణ పూర్తి చేసి చెప్తాను” అని తెలిపారు. అయితే, అసలైన సమాజ విచారణ పూర్తికాకుండానే, విచారణ పూర్తయినట్లుగా ఐదుగురు బాధితులను సంతకాలు చేయాలని డిఎల్పీవో ఆదేశించారు.

దీనిపై స్పందించిన బాధితులు

ఇంకా క్షేత్రస్థాయి విచారణే పూర్తికాలేదు, మా ముందేం విచారించకుండానే సంతకాలు ఎలా పెడతాం?” అని ప్రశ్నించారు. బాధితుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయిన సదరు డిఎల్పీవో, “సంతకాలు పెడితే



పెట్టండి, లేకపోతే మానెయ్యండి” అంటూ నిర్లక్ష్యంగా, బాధితులను తీవ్రంగా దూషిస్తూ మాట్లాడారని బాధితులు ఆరోపిస్తున్నారు.

ప్రజాస్వామ్యంలో న్యాయం జరిగేది ఏలా?

??ప్రజా సమస్యలను పరిష్కరించి, అక్రమాలను వెలికితీయాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారి ఇలా బాధితులపై దౌర్జన్యంగా మాట్లాడటంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. “ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యంగా మాట్లాడితే ఇక మాకు న్యాయం ఎక్కడ జరుగుతుంది? ప్రజాధనాన్ని కాపాడాల్సిన అధికారులే ఇలా వ్యవహరిస్తే ఎవరికి చెప్పుకోవాలి?” అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

??ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, సమగ్ర విచారణ జరిపించి, బాధితులపై దుర్భాషలాడిన సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని బానోజీపేట గ్రామ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

న్యాయ పోరాటంతో రైతుల విజయం

- రైతుల గోడు పట్టని ఎమ్మెల్యే వినోద్ రాజీనామా చేయాలి
- బయ్యారంలో రైతుల సంబరాలు
- చీరాల బీచ్ లో ఎమ్మెల్యే జల్సాలు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 3



తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో బయ్యారం గ్రామంలో రైతుల కళ్లల్లో ఆనందం కలిగింది. అనేక పోరాటాలు చేసి, చివరికి న్యాయ పోరాటంతో రైతులు విజయం సాధించారు. గ్రామంలో వారి భూములను దుక్కి దున్ని బాజా భజంత్రీలతో ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం బయ్యారం గ్రామంలో రైతుల భూముల్లో దుక్కి దున్నారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ న్యాయ పోరాటంతో రైతులు విజయం సాధించారు అని అన్నారు. పేద రైతులకు భూములు దక్కేలా చేసిన న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకొని వారిని వేధిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తు ఆక్రమించుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ దున్నపోతు మీద వర్షం పడ్డా చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వినోద్ రైతుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని, ఆయన చీరాల బీచ్లో జల్సాలు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోనీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు రైతుల భూములు కబ్జా చేస్తే ప్రతి దాడులు చేయడానికి కూడా వెనుకాడరని కొయ్యల ఏమాజి హెచ్చరించారు. గత యాభై ఏళ్లుగా అనేక మంది రైతులు సాగు చేస్తున్న భూములను అటవీ శాఖ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని వారికి ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం పట్టాలు కూడా మంజూరు చేసిందని తెలిపారు. అప్పటి నుండి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. కానీ అటవీశాఖ అధికారులు ఇటీవల జోక్యం చేసుకొని రైతుల పై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చేలల్లో వెళ్లకుండా సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. దీనివల్ల పేద రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు. వారికి అన్ని హక్కులున్నా అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం శోచనీయం అన్నారు. అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించారు. అటవీశాఖ కార్యాలయాని బాధిత రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద రైతుల భూములు టార్గెట్ చేసుకొని వ్యాపారం చేస్తున్నదని అన్నారు. 22ఆ పేరుతో లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని తెలిపారు. పేదల భూములను అటవీ శాఖ అధికారులు బలవంతంగా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఎమ్మెల్యే వినోద్ రైతుల సమస్యలు పట్టించుకోవాలని , లేకుంటే పేదల ఉసురు తగులుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పులగం తిరుపతి, కేశవ్ రెడ్డి, మహిళా మోర్చ మండల అధ్యక్షులు ముదిమడుగుల లావణ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, కల్లేపల్లి నవీన్, ఎస్సీ మోరచ్చ జిల్లా నాయకులు నర్సింగ్, శ్రీనివాస్, రాజ కుమార్, ప్రశాంత్, అవినాష్, నాయకులు ముల్కల సత్యనారాయణ, జుమిడీ వెంకటేష్, ముడిమడుగుల శంకర్, పోషం, గోగర్ల లక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.



తిలక్ వాకర్స్ సేవలు అభినందనీయం

– మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్...

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 3

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు అభిననియమని మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ అన్నారు. శుక్రవారం రాత్రి రాంజీ గోండు లో నిర్వహించిన తిలక్ వాకర్స్ 4వ వార్షికోత్సవ వేడుకలులో దావ స్వాతి,. రూరల్ సీఐ, హనుక్, టిఫిసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కౌన్సిలర్ కంకటి ప్రణిత శ్రీనివాస్ లు పాల్గొన్నారు. తిలక్ వాకర్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి కంటే వాడ నగేష్ వివరించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో నూతనంగా అన్నపూర్ణ పథకం ప్రారభించారు. ఈ కార్యక్రమం లో తిలక్ వాకర్స్ అధ్యక్షులు రంగ రామన్న, కోశాధికారి కజ్జం రమేష్ , వ్యవస్థాపక అధ్యక్షులు రత్నం రాజన్న,సభ్యులు కోడి రమేష్,చేను రవి,పోలు శ్రీనివాస్, వెంకటరాజం, పాత భాస్కర్,రాజ్ కుమార్, గంట శ్రీనివాస్,లింగయ్య, సత్తెయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రణవి పసిడి చరిత్ర

యువ గోల్ఫర్, మైసూర్ అమ్మాయి ప్రణవి శరత్ ఉర్స్ భారత్‌కు అనూహ్య పతకం అందించింది. ఆసియా గేమ్స్ గోల్ఫ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన దేశ తొలి మహిళా గోల్ఫర్‌గా చరిత్రకెక్కింది. 23 ఏండ్ల ప్రణవి మహిళల టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌తోనూ మెరిసింది. శనివారం ముగిసిన వ్యక్తిగత విభాగం ఫైనల్లో ఆమె అగ్రస్థానం అందుకుంది. నాలుగు రోజుల ఆట ముగిసేసరికి 15-అండర్ 265 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ అందుకుంది. 2002లో పురుషుల విభాగంలో శివ్ కపూర్ స్వర్ణం నెగ్గిన తర్వాత ఆసియాడ్ వ్యక్తిగత గోల్ఫ్‌లో భారత్ పసిడి పతకం దక్కడం ఇదే తొలిసారి. అనంతరం మహిళల జట్టుకు ప్రణవి రజతం అందించింది. ప్రణవి, అదితి అశోక్, దీక్షా డాగర్‌తో కూడిన భారత్ 546 పాయింట్ల ఓవరాల్ స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. ఆసియాడ్ చరిత్రలో భారత మహిళల గోల్ఫ్ జట్టుకు ఇది అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం.



తప్పకుండా చర్యలు తీసుకుంటాం.. చుట్టమల్లె సాంగ్ వివాదంపై జాన్వీ కపూర్ రియాక్షన్..

'దేవర' చిత్రంలోని 'చుట్టమల్లే' పాటను ఏఐ (ూ×) టెక్నాలజీతో అసభ్యకరంగా మార్ఫింగ్ చేయడంపై హీరోయిన్ జాన్వీ కపూర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నకిలీ వీడియోలను క్రియేట్ చేయడం, షేర్ చేయడం ఏఐ దుర్వినియోగమేనని పేర్కొంటూ, ఈ వికృత చేష్టలకు పాల్పడిన వారిపై తప్పకుండా తీవ్రమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఏఐ వీడియోస్ చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి ప్లాట్ ఫామ్స్ లో ఏదోక విషయంపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంటెంట్ వైరల్ అవుతుంది. అయితే ఈ సాంకేతికతను కొందరు వ్యక్తులు దుర్వినియోగం చేయడం మాత్రం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) టెక్నాలజీని ఉపయోగించి హీరోహీరోయిన్స్ చిత్రాలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేయడం ఇటీవల కాలంలో ఎక్కువైందే. అయితే కేవలం కథానాయికల చిత్రాలు కాదు.. ఇప్పుడు దేవర చిత్రంలోని చుట్టమల్లే పాటను సైతం ఏఐ ఉపయోగించి అసభ్యకరంగా సృష్టించారు. ఇప్పుడు ఈ విషయం సినీ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. ఇప్పటికే ఈ ఏఐ వీడియోపై మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రియాక్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఇక ఇప్పుడు ఈ వివాదం పై హీరోయిన్ జాన్వీ కపూర్ సైతం స్పందించింది. ఏఐ టెక్నాలజీని ఇలా దుర్వినియోగం చేయడం కలవరపాటుకు గురిచేస్తోందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.



మరీ ఎక్కువ అందంగా ఉందని సినిమాల్లో నుంచి తీసేశారు.. అవకాశాలన్ని పోయాయ్..

కేవలం అందంగా ఉన్నందుకే ఆమె అనేక సినిమాల నుండి తిరస్కరించబడింది. చాలా మంది దర్శకులు ఆమెను ఒక 'మెయిన్‌స్ట్రీమ్' నటిగా భావించి నిరాకరించారు. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ నటి దియా మిర్జా. తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు.

సూర్యకాంతం చనిపోతే ఎవరూ వెళ్లలేదు.. ఫోన్ చేసి ఓదార్చిన ఆ ఇద్దరు టాలీవుడ్ హీరోలు..

సూర్యకాంతం చనిపోయినప్పుడు చిత్రసీమ నుంచి ఎవరూ నేరుగా రాలేకపోయినా, ఆ ఇద్దరు టాలీవుడ్ అగ్ర హీరోలు ఫోన్ చేసి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడుతూ, ఆమె పట్ల తమకున్న అపారమైన గౌరవాన్ని, ఆప్యాయతను ఆ ఫోన్ కాల్ ద్వారా వ్యక్తం చేస్తూ పరామర్శించారు. తెలుగు చిత్రసీమలో తమదైన నటనతో చెరగని ముద్ర వేసిన మహానటులు అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు. వెండితెరపై ఎంతటి పోటీ ఉన్నప్పటికీ, వ్యక్తిగత జీవితంలో ,తోటి నటీనటుల పట్ల వారు చూపించే ఆప్యాయత, గౌరవం ఎల్లప్పుడూ ఎంతో ప్రత్యేకమైనవి.





దాయాదిని దంచేసి.. 85 తో సరి

- స్వర్ణం నిలబెట్టుకున్న టీమిండియా
- మెరిసిన తిలక్, అభి ఆఖరి రోజుఐదు స్వర్ణాలు
- అదరగొట్టిన క్రికెట్, హాకీ జట్లు ఆర్చర్ కుంకుమ్, గోల్ఫర్ ప్రణవి చరిత్ర
- భారత్ ఖాతాలో 21 స్వర్ణాలు మొత్తం 85 పతకాలతో 4వ స్థానం ఖాయం!
- నేడు ఆసియాడ్ ముగింపు

ఆసియా గేమ్స్‌లో పతక పోటీల ఆఖరి రోజు భారత్ ఐదు స్వర్ణాలతో మెరిసింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను పడగొట్టి పురుషుల క్రికెట్ జట్టు.. మలేషియాను మట్టి కరిపించి హాకీ జట్టు తమ పసిడి పతకాలను నిలబెట్టుకున్నాయి. ఒలింపిక్ మెడలిస్ట్ రెజ్లర్ అమన్ సెహ్రావత్ స్వర్ణ పట్టుతో సత్తా చాటితే.. 17 ఏండ్ల యువ ఆర్చర్ కుంకుమ్ మొహోద్, గోల్ఫర్ ప్రణవి చరిత్రాత్మక స్వర్ణాలతో రికార్డు సృష్టించారు. 21 స్వర్ణాలు.. 27 రజతాలు, 37 కాంస్యాలతో 85 పతకాలు అందుకున్న భారత్ నాలుగో స్థానం దాదాపు ఖాయం చేసుకుంది. ఐదో ప్లేస్‌లో ఉన్న ఉజ్బెకిస్థాన్ చివరి రోజు ఈక్వెస్ట్రియన్ పోటీల్లో స్వర్ణం అందుకోకపోతే భారత ర్యాంకులో మార్పు ఉండదు. ఆసియాడ్ టాప్-5లో నిలవాలన్న భారత్ లక్ష్యం నెరవేరినా గత ఎడిషన్ (106) మాదిరిగా 'పతక శతకానికి' మాత్రం చాలా దూరంలో నిలిపోయింది. ఎప్పట్లానే చైనా అగ్రస్థానం అందుకుంది. ఏకంగా 169 స్వర్ణాలు సహా 341 పతకాలతో ఆసియాలో తిరుగులేని శక్తిగా కొనసాగుతోంది. ఆదివారం జరిగే ముగింపు వేడుకలతో ఆసియాడ్ మెరుపులకు తెరపడనుంది.

అమన్‌కు గోల్డ్.. అంతిమ్‌కు సిల్వర్



పురుషుల 57 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో అమన్ చాంపియన్‌గా నిలిచాడు. గత ఆసియాడ్‌లో సాధించిన కాంస్యాన్ని ఈసారి పసిడిగా మార్చుకున్నాడు. ఫైనల్లో అమన్ 11-7తో ఉత్తర కొరియాకు చెందిన ప్రపంచ చాంపియన్ చోంగ్ సాంగ్ హోన్‌ను ఓడించి ఔరా అనిపించాడు. మహిళల 53 కేజీల విభాగంలో స్వర్ణం సాధించి స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ సరసన నిలవాలని ఆశించిన అంతిమ్ ఆశ నెరవేరలేదు. ఫైనల్లో 1-9తో జపాన్ రెజ్లర్, వరల్డ్ చాంపియన్ మోయ్ మియోకా చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. పురుషుల 97 కేజీల విభాగం కాంస్య పతక పోరులో దీపక్ పునియా 2-1తో గాన్‌బాటార్ (మంగోలియా)పై నెగ్గాడు. కాగా, సాగర్ జగ్లాన్ (74 కేజీలు), మనీషా భన్వాలా (57 కేజీలు) నిరాశపరిచారు.ఈ ఆసియాడ్‌లో భారత రెజ్లర్లు రెండేసి స్వర్ణాలు, రజతాలు, కాంస్యాలతో ఆరు పతకాలు అందుకున్నారు.



హాకీ కిరీటం మనదే

కాకమిగహరా (జపాన్): పురుషుల హాకీలో అద్భుత ఆటను కొనసాగించిన డిఫెండింగ్ చాంపియన్ భారత్ తన స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. వరుసగా రెండోసారి ఆసియాడ్ చాంపియన్‌గా నిలిచి ఒలింపిక్ బెర్త్ కూడా అందుకుంది.ఒకే ఎడిషన్ ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు నెగ్గి కొత్త చరిత్ర సృష్టించాయి. శనివారం జరిగిన ఏకపక్ష తుదిపోరులో భారత ఆటగాళ్లు 5-1తో మలేషియాను చిత్తు చేశారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 11, 57వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆట ప్రారంభంలో మలేషియా పోటీ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ భారత్ క్రమంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. జుగ్‌రాజ్ సింగ్ (24వ ని), హార్దిక్ సింగ్ (42వ ని), షీలానంద్ లక్రా (54వ ని) క్రమ తప్పకుండా గోల్స్ చేశారు. మలేసియా తరఫున ఏకైక 14వ నిమిషంలోసిల్వేరియస్ చేశాడు. కాగా, ఆసియా క్రీడల చరిత్రలో పాకిస్థాన్ తర్వాత వరుసగా రెండుసార్లు స్వర్ణం సాధించిన రెండో దేశంగా భారత్ నిలిచింది. అలాగే ఆసియాడ్‌లో రెండు పసిడి పతకాలు అందించిన తొలి కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ సింగ్ రికార్డుకెక్కాడు. ఓవరాల్‌గా ఆసియాడ్‌లో భారత్‌కు ఇది ఐదో పసిడి పతకం. ఇక, హర్మన్‌ప్రీత్ ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ (12) చేసిన ఆటగాడిగా నిలిచాడు.

బ్రెజిల్ 4.. భారత్ 0

దాదాపు 51 వేల మంది అభిమానుల కోలాహలం మధ్య సాల్ట్‌లేక్ స్టేడియం ఆతిథ్యం ఇచ్చిన చరిత్రాత్మక అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్‌పై ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ బ్రెజిల్ ఘన విజయం సాధించింది. శనివారం జరిగిన పోరులో బ్రెజిల్ 4-0తో గెలించింది. అయితే ప్రపంచ సాకర్ పవర్‌హౌజ్ అయిన సాంబా టీమ్‌తో భారత్ ధైర్యంగా పోరాడింది. మన్వీర్ సింగ్, అనిరుధ్ థాపా, ర్యాన్ విలియమ్స్ తొలి 25 నిమిషాల్లో ప్రతిభ చాటారు. అయితే 28వ నిమిషంలోబ్రెజిల్ ఆటగాడు ఎస్టెవావో భారత డిఫెన్స్‌ను బ్రేక్ చేసి తొలి గోల్ కొట్టాడు. అక్కడి నుంచి సాంబా జట్టు జోరు పెంచింది. పెడ్రో (42వ ని) మరో గోల్ చేయగా.. శామ్యూల్ లినో (58, 90ం5వ ని) డబుల్ గోల్‌తో బ్రెజిల్‌కు - 0తో ఘన విజయాన్ని అందించాడు. మన్వీర్ కొట్టిన షాట్ గోల్ పోస్ట్‌కు తగిలి రావడంతో భారత్ గోల్స్ ఖాతా తెరవలేకపోయింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020